


# సూర్య
శ్రీ దినపత్రిక
www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శుక్రవారం 30-10-2025 పేజీలు: 17


# పర్సనల్ సెక్రటరీ నా... మజాకా...!!

- జీవీఎంసీ లో కీలక నేత పీఏ రింగ్ మాస్టర్
- పైసా వసూళ్ల లో మహా దిట్ట
- షాడో నేత గా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో హావా
- బిల్లులు,అక్రమ నిర్మాణాల పై అధికారుల నుండి మామూళ్ల దందా
- నేను ప్రదానం అంటూ అధికారుల ముందు పీఏ ఓవర్ యాక్షన్
- భయం తో కాసులు ముట్టజెపుతున్న అధికారులు
- ముఖ్యమంత్రి కి గుట్టుచప్పుడు గా పీఏ పై ఫిర్యాదు

3 లో

### అంగరంగ వైభవంగా

## అప్పన్న నిత్య కల్యాణం



(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)


ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. (తరువాయి 2వ పేజీలో)



2 లో

విశాఖ డిప్యూటీ పోలీసు కమిషనర్ జోన్ -1 గా జగదీష్ ఆడహళ్లి ఐపీఎస్

## బెట్టింగ్ నిర్వాహకులపై సిపి ఉక్కు పాదం..



- బెట్టింగ్ నిర్వాహకుల సహాయకులను అరెస్టు చేసిన పోలీసులు
- ఇద్దరు నిందితుల రిమాండ్ కు తరలింపు
- సైబర్ క్రైం పోలీసుల పనితీరు పై సీపీ హర్షం

2వ పేజీలో

## గెడ్డవాగులో పడి బాలిక గల్లంతు



●సీఐ శ్రీధర్ అద్వర్యం కొనసాగుతున్న గాలింపు చర్యలు ●దొరకని ఆచూకీ ●కన్నీటి పర్యంతమవుతున్న కుటుంబ సభ్యులు ●ఘటన పై సీపీ,కలెక్టర్ ఆరా..!

2 లో




# బెట్టింగ్ నిర్వాహకులపై సిపి ఉక్కు పాదం..

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులపై విశాఖ సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఉక్కు పాదం మోపుతున్నారు. విశాఖలో క్రికెట్ బెట్టింగుల నిర్వాహకులపై ఇప్పటికే పూర్తిస్థాయిలో నిఘా పెట్టారు. సంబంధిత పోలీసు అధికారులకు క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులపై ఉక్కుపాదం మోపాలని ఆదేశాలను జారీ చేశారు. దీంతో పోలీసు అధికారులు నగరాన్ని జల్లెడ పట్టారు. తమకు అందిన సమాచారంతో, సాంకేతిక పరిజ్ఞానంతో ఇద్దరు నిందితులను అరెస్టు చేయడం జరిగింది. వారిని రిమాండ్ కు తరలించడం కూడా జరిగింది. అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, డబ్బులు ఆశ చూపించి, వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంతా ఖాళీ చేసే క్రికెట్ బెట్టింగ్ వెబ్ సైట్ లలో డబ్బు పెట్టేలాగా ప్రేరేపిస్తూ వారి జీవితాలను నాశనం చేస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్స్చేంజ్ 66 అండ్ బ్లాక్ డైమండ్9.కం అనే అనేక అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ల ద్వారా క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టగా, దర్యాప్తు సమయంలో అదిక లాభాల ఆశతో అదే యాప్‌లో నిరంతరం బెట్టింగ్ ఆడుతూ, ఇతరులకు కూడా ఈ బెట్టింగ్ విధానం చెప్పి, వారికి క్రికెట్ బెట్టింగ్ ఆడటానికి అవసరమైన లింక్స్ ఇచ్చి, వాటి ద్వారా ఇతరులను క్రికెట్ బెట్టింగ్‌లో ఆడించేవారిగా నిర్ధారించుకొని ముద్దాయిల అయినటువంటి అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలానికి చెందిన పెయ్యిల త్రినాద్, (23), కసిరెడ్డి బాల సంజీవ రావు( 39 ) అనే ఇద్దరు వ్యక్తులను పత్యేకమైన నిఘా పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ ముద్దాయిల ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకిల గురుంచి సమాచారం వెలుగులోకి వచ్చింది, వారిని , బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాళ్ళను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేయడం జరుగుతుందని పోలీసుల తెలియజేశారు.

# గెడ్డవాగులో పడి బాలిక గల్లంతు



**పద్మనాభం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** చేతికి అంది వస్తున్న అమ్మాయి, బాగా చదివి ప్రయోజకురాలయి కుటుంబానికి అండగా ఉంటాదని కుటుంబ సభ్యులందరూ భావించారు. కానీ విధి వక్రంచింది. ఆ బాలిక ప్రాణాలను బలికొంది. దీంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగారు. బాధగా విలపించారు. పద్మనాభం మండలం మద్ది పంచాయతీ పరిధిలో తునిపాలం గ్రామంలో ఈ విషాదం చోటుచేసుకుంది. తునిపాలం గ్రామానికి చెందిన కాళ్ల శ్రీను, గౌరీ దంపతుల రెండవ కుమార్తె ధనుశ్రీ (13) గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో స్నేహితులతో కలిసి గ్రామానికి ఆనుకొని ఉన్న గెడ్డవాగు దగ్గరికి ఆడుకోవటం కోసం అని వెళ్లి గెడ్డలో కాలు జారిపడి ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డలో బాలిక గల్లంతయింది. ధనుశ్రీ స్నేహితులు బోరున విలపిస్తూ గ్రామస్తులందరినీ పిలువుగా వారు వచ్చి వెతికిన ఫలితం లేకపోయింది. అప్పటికే విషయం తెలిసిన పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది గాలింపు చర్యలు మొదలుపెట్టారు. అనంతరం రెవెన్యూ, మండల పరిషత్, విద్యాశాఖ, స్థానిక సచివాలయ సిబ్బంది తదితరులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్ సహాయక బృందాలు మూడు డ్రోన్లతో కలిపి గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ బాలిక ఆచూకీ సాయంత్రం వరకు దొరకలేదు. చీకటి పడడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. శుక్రవారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్, స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావు తెలిపారు. సాయంత్రం సంఘటన స్థలానికి భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ సిహెచ్ విజయబాబు, మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ,టిడిపి మండలం మాజీ అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్, స్థానిక కూటమినేతలు కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. అనంతరం భీమిలి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి చిన్న శ్రీను, స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, మండల వైసీపీ నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

**శోక సంద్రం లో కుటుంబ సభ్యులు..**

బాలిక కుటుంబ సభ్యులను వారించడం ఎవరితరం కాలేకపోయింది. తమ కుమార్తె ఇక లేదనే నిజాన్ని తట్టుకోలేక భారంగా, బాధగా వినిపించ సాగారు. అభం శుభం తెలియని అమాయక చిన్న పిల్ల కళ్ళముందే గెడ్డలో పడి గల్లంతయిపోవడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్థానిక గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

# గాజువాకలో కమిషనర్ సుడిగాలి పర్యటన



**-డోర్ టు డోర్ వ్యర్థాలు సేకరణ జరగాలి**

**-క్రాప్ వాహనాల పనితీరు మెరుగుపరుచుకోవాలి**

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



క్లాప్ వాహనాలు ప్రతి ఇంటి నుండి తప్పనిసరిగా వ్యర్థాల సేకరణ నిత్యం జరపాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన 6వ జోన్ లో 73, 74, 75, 76 వార్డుల పరిధిలోని సన్నత్ నగర్, సమతా నగర్, పెదగంట్యాడ, గంగవరం, బీసీ రోడ్, హెచ్.బి.కాలనీ తదితర ప్రాంతాలలోని సుడిగాలి పర్యటన చేసి క్లాప్ వాహనాల పనితీరును, ప్రధాన గెడ్డలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ 6వ జోన్ లో పనిచేస్తున్న క్లాప్ వాహనాల పనితీరును పరిశీలించి, క్లాప్ వాహనాలు వీధులలో, కాలనీలలో,అంతర్గత రోడ్లలో వ్యర్థాల సేకరణ జరపకుండా ప్రధాన రహదారులపై ఎక్కువగా ఉంటున్నాయని, వాహనాల్లో అమర్చిన మైక్ అనౌన్స్మెంట్ కూడా సరిగా చేయడం లేదని ,ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణలో క్లాప్ వాహనాల పనితీరు మెరుగుపరుచుకోవాలని , అలా కానిచో కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్లను, వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. వార్డు సచివాలయం కార్యదర్శులతో మాట్లాడుతూ క్లాప్ వాహనాలు ఎన్ని గంటలకు విధులకు వస్తున్నాయని, ఎన్ని ట్రిప్పులు వ్యర్థాలను సేకరించి తరలిస్తున్నాయని, ఒక్కొక్క క్లాప్ వాహనం ఎన్ని నివాసాల నుండి వ్యర్థాలను సేకరిస్తున్నారని కమిషనర్ ఆరా తీశారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రతి క్లాప్ వాహనం ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చూడాలని వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.అనంతరం 73, 76 వార్డులలో ఉన్న ప్రధాన గెడ్డలను పరిశీలించి, వర్షాలకు అధికంగా గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడతాయని ,వాటిని గుర్తించి వెంటనే తొలగించి , వర్షపు నీరు సాఫీగా పోయే విధంగా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రిని ఆదేశించారు. గంగవరం పోర్టు వద్ద ఉన్న ప్రధాన గెడ్డలో అడ్డంకులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించి వ్యర్థాలు పేరుకుపోకుండా జాగ్రత్తలు పాటించాలని, వర్షాల వలన రోడ్ల పైన చిన్నచిన్న గుంటల్లో నీరు చేరి దోమలు వృద్ధి చెందకుండా వాటిని తొలగించాలని ఎ.ఎమ్.ఓ.హెచ్ కిరణ్ కుమార్ ను కమిషనర్ ఆదేశించారు.

# విశాఖ డిప్యూటీ పోలీసు కమిషనర్ జోన్ -1 గా జగదీష్ ఆడహాల్లి ఐపీఎస్

**విశాఖ క్రైం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీసు కమిషనరేట్ పని చేసిన డిప్యూటీ పోలీసు కమిషనర్ -జోన్ వన్ డీసీపీ అజిత్ వెజండ్ల ఐపీఎస్ ఇటీవల బదిలీ అయ్యారు.దీనితో కొంత కాలం గా డీసీపీ -1 పోస్టు కు ప్రభుత్వం ఎవరికి భర్తీ చేయలేదు.దీనితో డీసీపీ -2 ప్రశాంతి మేరీ ఆదనపు బాధ్యతలు స్వీకరించారు.తాజాగా గురువారం సాయంత్రం 2020 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన జగదీష్ ఆడహాల్లి కి పోస్టింగ్ ఇస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా లో అడిషనల్ ఎస్పీ గా బాధ్యతలు చేస్తున్నారు.నేడో రేపో విశాఖ పోలీసు కమిషనరేట్ లో డీసీపీ - 1 గా బాధ్యతలు స్వీకరించినున్నారు.

# అంగరంగ వైభముగా అప్పన్న నిత్య కల్యాణం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు.నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యవసరాల పంపిణీ



**భీమునిపట్నం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మొంథా తుఫాను కారణంగా జీవీఎంసీ 4వ వార్డు చేపల ఉప్పాడ పునరావాస కేంద్రాలకు వచ్చిన 15 మంది బాధిత కుటుంబాలకు గురువారం విజయబాబు, భీమిలి తాసిల్దార్ రామారావు, 4వ వార్డు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాసి త్రినాధ్ కుమార్, వార్డు సీనియర్ నాయకులు కారి అప్పారావు చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు 50 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, లీటర్ నూనె, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళాదుంపలు, కిలో చక్కెరతో పాటుగా ఒక్కో కుటుంబానికి రూ.3,000ల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన నాయకులు



**భీమునిపట్నం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలం సింగన్న బంధ గ్రామపంచాయతీ పరిధిలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పంటలను గురువారం సింగన్న బంధ గ్రామపంచాయతీ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, సింగన్న బంధ విఆర్ఓ శ్యాంసుందర్, విలేజ్ అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రమీల, జిఎన్ఎస్ కమ్యూనికేషన్స్ ప్రొప్రైటర్ గాడు అప్పల నాయుడు, స్థానిక రైతులు గణేష్, గురప్ప, శ్రీను, కేబుల్ వెంకట్రావు తదితరులు సందర్శించి రైతుల ఇబ్బందులను తెలుసుకుని వారికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు.

# పర్సనల్ సెక్రటరీ నా .. మజాకా..!!

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న సామెత చక్కగా పాటిస్తూ, రెండు చేతుల దండిగా దండుకుంటున్న ఆ పిఏ వైఖరి పై జీవీఎంసీ లో అందరూ తీవ్రస్థాయిలో చర్చించుకుంటున్నారు. జీవీఎంసీలో ఆ కీలక నేతకు సరైన విషయ పరిజ్ఞానం లేకపోవడం, స్వతహాగా ఆస్తిపరుడు కావడం తో, వసూళ్లు, అక్రమాలపై అంతగా ఆసక్తి లేకపోవడంతో ఆ పీఏకు అది కలిసి వచ్చింది. ఇంకేముంది సార్ చెప్పారంటూ అన్నింటికీ అందర్నీ తలో చేయి వేసి , జేబులు నింపేసుకుంటున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దసరా చందాలతో పాటు అనేక పండగలు పేరిట, పర్యటనల పేరిట భారీగానే దండుకుంటున్నాడని అనేకమంది గగ్గోలు పెడుతున్నారు. స్థాయి సంఘంతో పాటు కౌన్సిల్లో అజెండాలు ఆమోదంపొందాలంటే ఆ పిఏ ను కలవాల్సిందే. చేయి తడపాల్సిందే. ఎవరికైనా బదిలీ కావాలన్నా నచ్చిన సీటు వేయించాలన్న ఆ పి ఏ హుక్కుం జారీ చేస్తున్నారు. ప్రైవేట్ పిఏ ఉద్యోగం కావడంతో ఉన్న ఈ ఐదు నెలలే దండిగా దండుకోవాలన్న అత్యాశతో బరితెగించి మరి అందర్నీ బెదిరిస్తున్నాడని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపుల్లో మూడు నుంచి ఐదు శాతం వసూలు చేస్తున్నాడు ఆ పి ఏ ... నగరంలోని అన్ని జోన్లలో టౌన్ ప్లానింగ్ అధికారులపై నిత్యం ఒత్తిడి తెచ్చి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ ఫైల్ ల ను అప్రూవల్ చేయిస్తూ, అనధికార నిర్మాణాలకు కేంద్ర బిందువుగా ఉండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాడు ఆ పిఏ అన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. అధికారులను, ఉద్యోగులను హేళన చేస్తూ, చులకన భావంతో పిలుస్తూ తెగ రెచ్చిపోతున్నాడు. ఆ పిఏ ... ఇటీవల స్టాండింగ్ కమిటీలో 205 అంశాలు ప్రతిపాదించారు. ఆ సమయంలో ఆ పి ఏ లక్షల్లో భారీగా వసూళ్లకు పాల్పడినట్లు తెలిసింది. వాటాల పంపకంలో తేడాలు రావడంతో ఆ పిఏ వాటాలు తీసుకోవడం పై పలువురు సభ్యులు వ్యతిరేకించినట్లు సమాచారం. ముడతల్లావా పార్కింగ్ కోసం ఓ గుత్తేదారుడు లక్షన్నర కమిషన్ గా ఇచ్చినట్లు సమాచారం. జీవీఎంసీ లో ఉన్న ఆ కీలక నేతకు తెలిసే ఈ పిఏ ఇదంతా చేస్తున్నాడా లేదా ? లేదా ఆయన్ని బురిడీ కొట్టించి జీవీఎంసీలో చక్రం తిప్పుతున్నాడా అన్న ప్రశ్న ఇప్పుడు జీవీఎంసీ విభాగాల్లో చక్కర్లు కడుతుంది. ఇలా ప్రతి స్టాండింగ్ కమిటీ సమావేశం లోకి వచ్చే అంశాలపై కమిషన్లు వసూలు చేయడంలో ఆయనే సూత్రధారని ప్రచారం సాగుతుంది. న్యాయవాది చదువుకున్నాను అంటూ అనేక మందిని బెదిరిస్తున్నట్లు కూడా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గతంలో మాజీ ఎంపీ సబ్బం హరి దగ్గర కూడా పీఏ గా చేశాడన్న ప్రచారం కూడా పెద్ద ఎత్తున వినిపిస్తుంది. ఆ విభాగంలో సిబ్బంది కూడా ఆయన ముందు సలాం చేయాల్సిందే. ప్రభుత్వ పిఏలు సైతం అనిగి, మణిగి, ఉండాల్సిందే. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులను పిఏ లు పెట్టుకుంటే వారికి అధికారుల హోదాతో పాటు, నియమ, నిబంధనలు, తమ పరిధి ఎంతవరకు తెలిసి పనిచేస్తారని లేదంటే ఉద్యోగం పోతుంది అన్న భయం వారిలో ఉంటుందని, ప్రైవేటు పిఏలను పెట్టుకుంటే వారు ఇలాగే బరితెగించి అక్రమ వసూళ్లకు పాల్పడతారని అనేకమంది అధికారులు అంటున్నారు.

**ప్రైవేట్ పిఏలు ప్రమాదమే....!**

ప్రజాప్రతినిధులారా తస్మాత్ జాగ్రత్త ! ప్రైవేటు పిఏ లను నమ్ముకుంటే ఎప్పుడైనా నట్టేట మునగాల్సిందే. ఇది అనేక మంది నేతలకు ఎదురైన పరాభవమే. అధికారం లో ఉండగా ఆ పిఏ ల పెత్తనంతో ఆయా పార్టీలకే చెడ్డపేరు వచ్చేలా చేస్తున్నారనేది నగ్నసత్యం. ప్రజా ప్రతినిధికి వచ్చిన ప్రజలకు అధికారులకు సంధానకర్తల ఉండాల్సిన పిఏ లు నేతల వ్యక్తిగత అంశాల్లోకి చొరబడి పాలనపై పట్టు బిగిస్తున్నారన్న వాదనలు అనేకం వినిపిస్తున్నాయి. అధికారికంగా జవాబు దారితనం లేకపోవడంతో , ఉన్నన్నాళ్ళు చక్రం తిప్పి కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించు కుంటున్నారన్న అనేకమంది పీఏ ల పైనే వ్యక్తమవుతున్నాయి. ప్రైవేట్ పిఏ ల వైకిరిపై అనేకమంది ప్రజాప్రతినిధులు తమకు మచ్చలు తెచ్చే వారిని పక్కన పెట్టేశారు. గతంలో హోం మంత్రి అనిత పీఏ పై ఇలాంటి ఆరోపణలు వస్తే వెంటనే తొలగించారు. అలాగే పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పిఏ ల పై ఆరోపణలు రావడంతో వారిని తీసేశారు. కీలకమైన ప్రజా ప్రతినిధుల వద్ద పిఏ పెత్తనం బాగా పెరిగిపోయిందన్న విమర్శలు అధికంగా వినిపిస్తుంది. జీవీఎంసీలో కూడా ఆ కీలక ప్రజా ప్రతినిధి పట్టించుకోకపోవడంతో వారి ఉనికికే ప్రమాదంగా మారిపోతుందన్న విమర్శలు వెలివెత్తుతున్నాయి. పిఏ లకు తమ లోగుట్టు అంతా తెలియడంతోనే వారిని నియంత్రించలేకపోతున్నారని ప్రచారం కూడా సాగుతుంది. అనేకమంది ప్రజాప్రతినిధులు పీఏల చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయారనీ ప్రచారం లేకపోలేదు.

# మితిమీరిన మొబైల్ వీక్షణం గుండెకు పోటు

**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మొబైల్ వీక్షణం మితిమీరడం, నిద్రలేమి, మత్తుపదార్థాల వినియోగం, తీవ్ర వత్తిడులకు గురికావడం వంటివి యువతలో గుండెపోటుకు దారితీసే అవకాశం ఉందని గీతం ఆసుపత్రి (జిమ్సర్) న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయభాస్కర రావు తెలిపారు. ప్రపంచ స్ట్రోక్ దినం సందర్భంగా గురువారం గీతం ఆసుపత్రిలో నిర్వహించిన ప్రత్యేక వైద్యశిభిరంలో ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాల లోపు వయస్సు గలవారిలో గుండెపోటు వంటివి రావడానికి ప్రధాన కారణం ఆరోగ్యపు అలవాట్లేనని అలాగే క్రమశిక్షణలేని జీవన విధానం అన్ని సమస్యలకు కారణం అని ఆయన తెలిపారు. సాధారణంగా అధికరక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, పొగత్రాగడం, ఊబకాయం వంటివి గుండెపోటుకు దారితీస్తాయని అయితే ఇటీవలి సంవత్సరాలలో మారుతున్న జీవనశ్కెలి కారణంగా తక్కువ వయుస్సు గల వారిలో సహితం గుండెపోటు లక్షణాలు బహిర్గతం అవుతున్నాయన్నారు. గీతం ఆసుపత్రిలో ఏటా 500 మంది రోగులను తాము పరీక్షిస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు. ఆసుపత్రిలో అధునాతన వైద్య పరికరాలతో చికిత్స అందించి సురక్షితంగా రోగులను తిరిగి ఇళ్ళకు పంపుతున్నామన్నారు. బరువు కోల్పోవడం, దృష్టిలోపాలు, చేతులలో బలహీనత, సరిగా మాట్లాడలేక పోవడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు సమీపంలోని వైద్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. గుండెపోటు సంభవించినప్పుడు మొదటి 4.5 గంటల సమయం



విలువైనదని, సకాలంలో చికిత్స ప్రారంభిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చునన్నారు. కాగా ఈ వైద్యశిభిరానికి స్థానిక ఎండాడ, సాగర్‌నగర్, రుషికొండ పరిసర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున స్థానికులు హజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ప్రపంచ స్ట్రోక్ దినం సందర్భంగా జిమ్సర్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిమ్సర్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, డాక్టర్ వి.దీప్తి, వైద్య విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాధాకృష్ణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**– మాజీ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి శ్రీనివాస్**

**ఆరిలోవ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమి నాడు శ్రీ రాధాకృష్ణ మహోత్సవాలు ఆర్కె బీచ్ రోడ్ లో ఉన్న గోకుల్ పార్క్ వద్ద పాలు, పెరుగుల యదుమేళ కార్యక్రమం జరుపు సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ విశాఖ జిల్లా యాదవ మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పౌర్ణమి నాడు రాధాకృష్ణ మహోత్సవాలు గోకుల్ పార్క్ సముద్ర తీరం వద్ద జరుపబడుతుందని ఈ కార్యక్రమానికి విశాఖ నలుమూలలా ఉన్నటువంటి యాదవ సోదర సోదరీమణులు మరియు భక్తులు పండుగని జరపటం ఆనవాయితీ గా వస్తుంది, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఈ రాధాకృష్ణ మహోత్సవంలో ప్రజలందరూ పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చందక రత్నం, తోనంగి రమణీ, నక్క పద్మ, ఒమ్మి ఈశ్వరి, ఒమ్మి కుమారి, ఎదుర అనురాధ, సర్వసిద్ధి కుంచమ్మ, నక్క అప్పలకొండ పాల్గొన్నారు.

# శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి రాట మహోత్సానికి కలెక్టర్ కు ఆహ్వానం



**విశాఖ సిటీ, అక్టోబర్ 30, మేజర్ న్యూస్:** మార్గశిర మాసోత్సవాల నేపథ్యంలో నవంబర్ 01వ తేదీన జరగనున్న బురుజుపేట శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి పందిరి రాట మహోత్సవ క్రతువుకు విచ్చేయవల్సిందిగా కోరుతూ ఆలయ అధికారులు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను సాదరంగా ఆహ్వానించారు. ఆలయ ఈవో కె. శోభారాణి, ఇతర అధికారులు, అర్చకులు కలెక్టర్ను గురువారం సాయంత్రం తన ఛాంబర్లో కలిసి సంప్రదాయ రీతిలో ఆహ్వానం తెలిపారు. దుశ్శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. అర్చకులు, వేద పండితులు అక్షితలు చల్లి ఆశీర్వచనాలు అందజేశారు. కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ సన్నిధిలో నవంబర్ 01వ తేదీన మార్గశిర మాసోత్సవాలకు అంకురార్పణ జరగ్గా నవంబర్ 21 నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# నీటిలో పడి అంగన్వాడీ ఆయా భర్త మృతి



**పద్మనాభం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలములోని చిన్నాపురం గ్రామానికి చెందిన బొట్ట రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసు వారు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నాపురం గ్రామానికి చెందిన బొట్ట రమణమ్మ అంగన్వాడీ ఆయాగా విధులు నిర్వహిస్తూ ఉంది. ఆమె భర్త బొట్ట రమణ (57) విపరీతంగా మద్యం సేవించే అలవాటు ఉందని, ఒక్కోసారి రెండు మూడు రోజులు ఇంటికి రాకుండా ఉండిపోయినట్లు తెలియజేశారు. అలాగే ఈనెల 28వ తారీఖున ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రానట్లు గురువారం 30వ తారీఖున చిన్నాపురం సచివాలయం వద్ద వర్షపు నీటి లో చనిపోయి ఉన్నట్లు ఆమెకు తెలియగా తన భర్త మద్యం ఎక్కువై తాగి ప్రమాదవశాత్తు పడిపోయి చనిపోయి ఉండవచ్చని పోలీసు వారికి ఇచ్చిన ఫిర్యాదులో తెలియజేయడం జరిగినది. పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ముగిసిన శ్రీ సత్య సాయి బాబా జన్మదినోత్సవ వేడుకలు

**– ఉపన్యాసకులు వెంపల అన్నాజి రావు**



**ఆరిలోవ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతవర్ష జన్మదినోత్సవ వేడుకలు ఓంకారమందిరం ఆరిలోవ భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి భాగవత సప్తాహం తోట గరువు శ్రీ ఎర్ని దుర్గమాంబ కళావేదిక లో ఘనంగా నిర్వహించారు. ఉపన్యాసకులు వెంపల అన్నాజి రావు నేతృత్యంలో పలువురు ముఖ్య అతిథులు పి ఆర్ ఎస్ నాయుడు, జిల్లా అధ్యక్షులు, బి. సాయికుమార్ కన్వీనర్,సిటీ సమితి , విశాఖ జిల్లా సత్యసాయి సేవా సంస్థలు పాల్గొన్నారు.




## భూసేకరణ పనులు వేగవంతం కావాలి

**: జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**

**విజయనగరం, అక్టోబరు 30, మేజర్‌న్యూస్:** జిల్లాలో పలు ప్రోజెక్టుల కోసం చేపడుతున్న భూసేకరణ కు సంబంధించిన అవార్డ్ పాస్ చేయడం, సంబంధిత అధికారులకు లేఖలు రాయడం, ఇతర ప్రాసెస్సింగ్ వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. గురువారం ముగ్గురు ఆర్.డి.ఓ లతో కలెక్టర్ తన ఛాంబర్లో భూసేకరణ పై సమీక్షించారు.



జాతీయ రహదారుల, భోగాపురం ఎయిర్పోర్ట్, ట్రైబల్ యూనివర్సిటీ, రెల్లి వద్ద గ్రేహౌండ్స్ కి కేటాయించిన భూమి, ఎం.ఎస్.ఎం.ఈ ల కోసం భూసేకరణ, మురునీరు ట్రీట్మెంట్ ప్లాంట్ కు, రైతు బజార్, విజయనగరం డిగ్రీ కళాశాలకు వేణుగోపాపురం వద్ద కేటాయించిన భూమి, నియోజకవర్గ పరిధిలో ఒక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు తదితర ప్రోజెక్టుల కు భూసేకరణ సమస్యల పై ఆర్.డి.ఓ ల తో చర్చించినారు. టైం లైన్ లోపల పనులు పూర్తి కావాలని, పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కరించుకోవాలని అదేశించారు. ఈ సమావేశంలో జె.సి సేదు మాధవన్, ఆర్.డి.ఓ లు కీర్తి, రామ్మోహన్, సత్యవాణి, సూపరింటెండెంట్ లు గోవింద, సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

## రైతుల కన్నీరు... తుడిచేసు అయ్యవారు

**– నందిగాం పర్యటనలో రైతులకు అభయమిచ్చిన బంగార్రాజు**

**భోగాపురం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** తుఫాను ప్రభావంతో నీట మునిగిన పంటలతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. భోగాపురం మండలం నందిగాం పంచాయతీలో ఈ పరిస్థితిని తెలుసుకొని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ ఆయా ప్రాంతాలను నేరుగా వెళ్లి పరిశీలించారు.



ఆరుగాలం పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో పెను తుఫాను సృష్టించిన బీభత్సాన్ని రైతులంతా కలిసి వారికి చెప్పారు. గ్రామంలో కౌలురైతు పోతిన తాతారావుకి చెందిన వరి పంట పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో పాటు పంట నష్టాన్ని అంచనా వేయించి రైతుకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవణమ్మ, ఎంపీడీవో స్వరూపరాణి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ వైకుంఠం నాయుడు, పార్లమెంట్ రెడ్డి సాధికార సంస్థ కన్వీనర్ నీలాపు అప్పల రామిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పిడుగు తోటరావు, ఏఎంసీ డైరెక్టర్ గరి వెంకటరమణ, సర్పంచ్ గరి మురళీ, తెదేపా నాయకులు ఉత్తాడ అప్పలసూరి తదితర అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన మండల సర్వసభ్య సమావేశం

**– క్రిమిలేయర్ స్ట్రక్చర్ పై సర్పంచు రఘుకు సభ్యులు తమ్మి నాయుడు, అప్పలనాయుడుల వాగ్వాదం**

**– చెప్పింది వినలేదంటూ ఆగ్రహంతో పావుతున్న విసిరేసిన సర్పంచ్ కోట్ల**

**– సభ పక్కదారి పట్టడంతో అర్ధాంతంగా సభను ముగించిన అధికారులు**



**పూసపాటిరేగ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** కొవ్వాడ స్మశానానికి సంబంధించిన క్రిమిలేయర్ స్ట్రక్చర్ వివాదం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తీవ్ర గందరగోళానికి దారితీసింది. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మహంతి కళ్యాణి అధ్యక్షతన గురువారం జరగగా కొవ్వాడ క్రిమిలేయర్ స్ట్రక్చర్ వివాదం సభను ఓ కుదుపు కుదుపేసింది. ఉపాధి హామీ పథకం కు సంబంధించిన ఆ శాఖ అధికారి వివరిస్తుండగా పేరాపురం ఎంపీటీసీ సభ్యుడు పతివాడ తమ్మి నాయుడు కొవ్వాడ స్మశానం కు సంబంధించిన తిరుమలేయర్ స్ట్రక్చర్ 2017లో నిర్మించగా ఎటువంటి అనుమతులు లేకుండా తొలగించారని, ఏ ప్రాతిపదికన తొలగించారు అధికారులు వివరణ ఇవ్వాలంటూ టెర్మినాయుడు పట్టుపట్టారు. దీనితో కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు కల్పించుకొని మా పంచాయతీ ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్ర జరుగుతోందని, వీటన్నింటినీ పూర్తి వివరాలతో మాట్లాడుతున్న రఘుకు సభ్యుడు తమ్మి నాయుడు అడ్డు తగిలారు. మీరు మా పంచాయతీ గురించి జోక్యం చేసుకున్నారు. కానీ మా పంచాయతీ పై అడిగేందుకు ఎంపీటీసీ పరిధి మీది కానందున తాకు చెప్పవలసిన అవసరం లేకపోయినప్పటికీ మా పంచాయతీ తరపున మాట్లాడవలసిన అవసరం సర్పంచిగా నాకు ఉంది కాబట్టి అన్ని వివరాలతో మాట్లాడుతాను అని చెప్పేందుకు రఘు ప్రయత్నించారు. ఆవశ్యాలన్నీ మాకొద్దు క్రిమిలేయర్ స్ట్రక్చర్ తొలగింపు తప్ప కాదా అని మరోసారి తమ్మి నాయుడు కోట్ల రఘు పై వాగ్వాదానికి దిగగా రఘు కూడా అదే స్థాయిలో సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. దీనితో పతివాడ ఎంపీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనాయుడు తమ్మి నాయుడు కు మద్దతు తెలుపుతూ కోట్ల రఘు తో అక్రమ తొలగింపులు నేరం కాదా అని ప్రశ్నించారు. దీనితో కొరకు ఎదురుదాడి చేస్తూ మా ఎంపీటీసీ పరిధిలో లేని సభ్యులు పతివాడ, పేరాపురం ఎంపీటీసీ సభ్యులైన టర్మినాయుడు అప్పలనాయుడులకు ఏం సంబంధం అంటూ రఘు తనదైన శైలిలో సమాధానం చెప్పేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ మధ్య వాగ్వాదం తారస్థాయికి చేరడంతో రఘు మాట్లాడుతున్న మైకును కట్ చేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ రఘు బయటకు వెళ్లిపోయేందుకు ప్రయత్నించగా మరల అధికారులే రఘుకు మైకు ఇచ్చి మాట్లాడుతుండగా సభ్యులు తమ్మి నాయుడు, అప్పలనాయుడులు రఘు మాట్లాడుతున్న అంశాలను మాట్లాడనీకుండానే మరలా మాటల యుద్ధం చేయడంతో చేతిలో ఉన్న మైకును రఘు విరగ్గొట్టి బయటికి వెళ్లిపోయారు. దీనితో అధికారులు సభను అర్ధాంతరంగా ముగింపు పలకాల్సి వచ్చింది.

# అధికారుల వైఫల్యమే సభ అంతరాయానికి కారణమా..?

**– పొట్టు తప్పుతున్న మండల సర్వసభ్య సమావేశాలు**


**పూసపాటిరేగ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు పెల్లి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారన్న నమ్మకంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల సర్వ సభ్య సమావేశాలను నిర్వహిస్తారు. సమావేశాలను సాంప్రదాయ బద్ధంగా అధికారులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ గత కొంతకాలంగా అధికారుల తప్పిదం వలన మండల సర్వసభ్య సమావేశాలు పక్కదారి పడుతున్నాయన్న అపవాదులు చోటు చేసుకుంటున్నాయి. సభను ఎంపీపీ హనుమత్తో అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. కానీ మండల పరిషత్తు సమావేశాల సమయంలో ఎంపీడీవో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ ఇతరత్రా సాంకేతిక కారణాలను ఎరగా చూపి మరికొందరికి బాధ్యతలను అప్పగించడంతో సభలను నిర్వహించడంలో వారు వైఫల్యం చెందుతున్నారన్న విమర్శలు రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి. తాజాగా జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో రాధిక గురువారం పాల్గొనాల్సి ఉంది. కానీ ఆమె అత్యవసరంగా సెలవు పెట్టి ఆమె స్థానంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఎవరే అన్నది అంతుపట్టని చిక్కు సమస్యగా గురువారం సమావేశంలో మిస్టరీగా మారింది. సభా వేదికపై మండల పరిషత్తు పరిపాలన అధికారి వైయస్సార్ నాయుడు తో పాటు, పిఓపిఆర్డి జ్ఞానేశ్వర్ రావు కూడా ఉండడంతో సభ్యులకు ఎవరు ఇన్చార్జి ఎంపీడీవో తెలియని పరిస్థితి నెలకొంది. దీనితో సభను నడిపించే తీరు కూడా అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారన్న విమర్శలు మూటగట్టుకున్నాయి. ముందు రెండు మూడు శాఖల ను సమీక్షించిన అధికారులు తర్వాత ముగింపు పలికే ప్రయత్నం చేశారు. దీనితో సభ్యుడు తమ్మి నాయుడు సభను అర్ధాంతరంగా వాయిదా వేయడంపై అభ్యంతరం తెలపగా మరల అధికారులు సభను నిర్వహించారు. మధ్యలో సమస్యలు సభ్యులు లేవనెత్తేటప్పుడు ఇన్చార్జి ఎంపీడీవో గా ఎవరు నిర్ణయం తీసుకోవాలని ది తేల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. సభ కొవ్వాడ స్వర్గధామం విషయంలో సభ్యులు లేవనెత్తిన సమస్యకు సభ పక్కదారి పట్టడమే కాకుండా కేకలు అరుపులతో సభ దద్దరిల్లియడంతో ఇంచార్జ్ ఎంపీడీవో గా ఎవరు ఏ నిర్ణయం తీసుకోలేక తెల్ల మోకాలు వేయడంతో సభ నిర్వహణలో పూర్తి వైఫల్యం చెంది మండల పరిషత్ చరిత్రలోనే పూర్తి వైఫల్యం అని పలువురు ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



# విద్యుత్ షాక్ తగిలి రెండు ఆవులు మృతి

**– బాధితులకు భరోసా కల్పించిన సర్పంచ్ నరేష్ కుమార్**

**మెరకముడిదాం, అక్టోబరు 30, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్త కర్ర గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు యొక్క రెండు పాడి ఆవులు విద్యుత్ షాక్ తగిలి గురువారం మృతి చెందాయి. గురువారం ఉదయం పశువులను మేత కోసం గర్భాం రెవెన్యూ పరిధిలో గల తోటలోకి ఎప్పటిలాగే సబ్బి. పైడితల్లి, సబ్బి.రామప్పమ్మ లు మేతకు తీసుకువెళ్ళారు. అప్పటికే తోటలో తెగిపడి ఉన్న విద్యుత్ వైర్లను తాకిన రెండు ఆవులు అక్కడక్కడే మృతి చెందాయి. ఇది గమనించిన రైతు సబ్బి. పైడితల్లి విద్యుత్ వైర్లు జోలికి వెళ్లకుండా కొత్తకర్ర గ్రామస్థులు కు, కొత్తకర్ర గ్రామ పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ కు రూపవతికి, గ్రామ పెద్దలు అయిన బూర్లె. నరేష్ కుమార్, సురేష్ కుమార్ లకు సమాచారం అందించాడు. ప్రమాద సంఘటన స్థలానికి చేరుకున్న సర్పంచ్ నరేష్ కుమార్ బాధితులకు పరిహారం వచ్చేటట్లు తమవంతు సహకారం అందిస్తామని బాధిత కుటుంబానికి బరోసా కల్పించారు. విద్యుత్ షాకు తో ఆవులు మృతి చెందిన విషయం తెలుసుకున్న మెరకముడిదాం పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ హైమావతి సంఘటన స్థలానికి వెళ్లి పోస్ట్ మార్టం చేసి పరిహారం కోసం సంబంధిత అధికారులు కు రిపోర్టులను అందిస్తామని డాక్టరు హైమావతి బాధిత రైతు సబ్బి. పైడితల్లి కి తెలిపారు.



## అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి

**: నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య**

**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో చేపటాల్సిందేనని, ఇందుకు నిరంతర ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సిబ్బందికి విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. గురువారం బీసీ కాలనీ, అయ్యన్నపేట, కామాక్షి నగర్, ఉడా కాలనీ, కణపాక ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. కాలువలు, రహదారులు, కల్వర్టు పనులను గమనించి తగు సూచనలు చేశారు.



అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో తప్పనిసరిగా క్షేత్ర పరిశీలకుడు ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజావసరాలను, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్న విధానంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. అనంతరం పారిశుద్ధ్య విధానాన్ని పరిశీలించారు. అన్నక్యాంటీన్లు తనిఖీ చేశారు.

# కూటమి పాలన ప్రచార ఆర్భాటమే...



### - ప్రజలకు చేసింది శూన్యం...
### : డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య

**నరసన్నపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం గంగాధరపేట గ్రామంలో జోనంకి -సుబ్రమణ్యపురం -వెంకటాపురం క్లస్టర్ పరిధి రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య) కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . ఈ కార్యక్రమం మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రచారార్భాటం తప్ప ప్రజలకు చేసింది శూన్యం అన్నారు , వైసీపీ పథకాలని కాపీ కొట్టి చంద్రబాబు ప్రచారం చేసుకుంటున్నారు, చిత్తూరు నుండి నరసన్నపేట వరకు కల్తీ మద్యం ఫ్యాక్టరీలు పెట్టి ప్రజలను కల్తీ మద్యానికి బానిసలు చేస్తున్నారు అని మండి పడ్డారు .వైసిపి కార్యకర్తలు ప్రజలకు నిజాలు తెలియజేయాలి అని సూచించారు .కార్యకర్తలకు, ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను డిజిటల్ బుక్ లో నమోదు చేయండి ,ప్రతీ కార్యకర్తకు న్యాయం చేస్తాం అని బరోసా ఇచ్చారు .ప్రజల మెచ్చిన పాలన త్వరలో రాబోతుంది అని ధీమా వ్యక్తం చేశారు . ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొవాలని అన్నారు .ఈ కార్యక్రమం లో ఎంపీపీ వాన గోపి, జిల్లా ఉప అధ్యక్షులు బగ్గు రామక్రిష్ణ, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గురుగుబెల్లి వెంకట రమణి,మండల అధ్యక్షులు కనుసు సీతారాం,మండల బూత్ కమిటీ అధ్యక్షులు పైడి విటల్ రావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు పొన్నాడ విజయ్ కుమార్, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు దువ్వరపు ప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నవిరి పోతయ్య, మండల ఉప అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు, ఎంపిటిసి వాన నగేష్ ,మండల యూత్ ఉప అధ్యక్షులు కూన వెంకటరమణ , ఎంపిటిసి తర్ర జీవరత్నం ,బోర సుందరరావు, త్రినాధరావు , కోట అప్పారావు , అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో ఎ యన్ యం మృతి



**కొత్తూరు, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం కడుము సచివాలయం లో ఎ యన్ యం గా పనిచేస్తున్న మాలతి (48) రోడ్డు ప్రమాదం లో మృతి చెందింది.గురువారం ఒడిశా కాశీనగర్ నుండి విధులు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనం పై కడుము వస్తుండగా అదుపు తప్పి రోడ్డు మీద పడిపోగా తలకు బలమైన దెబ్బ తగలడం తో చెవి నుండి రక్త స్రావం కావడం తో అక్కడక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకొన్న కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ పెద్దీన ప్రసన్న కుమార్, తన సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకోని పరిస్థితిని సమీక్షించారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నారు. శవపంచనామా అనంతరం పోస్టు మార్టం కోసం శవాన్ని పాతపట్నం సామాజిక ఆసుపత్రి కి తరలించారు. భర్త తో మృతురాలు మాలతి కి మనస్పర్థలు ఉన్న కారణంగా కన్నవారి ఇంటినుండి విధులు నిర్వహిస్తు న్నారు. మాలతి కుమారుడు అమెరికా లో ఉన్నత విద్య చదువుతున్నట్లు సమాచారం.

## వైసీపీ ఆధ్వర్యంలో కారిగూడ లో సంతకాలు సేకరణ



**కొత్తూరు, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** వైయస్సార్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కొత్తూరు మండలం కారిగూడ గిరిజన పంచాయితీ లో మండల వైసీపీ ఆధ్వర్యంలో గురువారం కోటి సంతకాలు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేసేందుకు నిర్ణయానికి వ్యతిరేకంగా కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు నేతృత్వం లో సంతకాలు కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సూచనలు మేరకు నిర్వహించిన కార్యక్రమానికి గిరిజనులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత గిరిజన ప్రాంతాలాల్లో ప్రభుత్వ వైద్యం ఎండమావిగా మిగిలిందని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే గిరిజనులకు ప్రభుత్వ వైద్యం అత్యంత ఖరీదు గా మారుతుందని చింతాడ సూర్యనారాయణ అన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ లు తులాల రాజకుమారి, కారిగూడ సర్పంచ్ లోదమ్మ , మహర్తాపురం సర్పంచ్ నాసు బాలకృష్ణ, వి లక్ష్మీనారాయణ, కృష్ణమోహన్,యంపిపి ప్రతినిధి సవర రమేష్, టి తులసీరావు ,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా కారిగూడ లో ఊరేగింపు నిర్వహించారు.




## రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి



**శ్రీకాకుళం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం రూరల్ మండలం పొన్నం పంచాయతీ, బట్టేరు, నైరా పంచాయతీలలో మొంథా తుఫాన్ ప్రభావం తో ఇబ్బంది పడుతున్న ప్రజలను, రైతులను కలసి పరామర్శించి ధైర్యం చెప్పిన వైసిపి యువ నాయకులు ధర్మాన రామ్ మనోహర్ నాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు విత్తనాలు ఎరువులు కై ఇబ్బందులకు గురి చేసిందని, అన్ని తట్టుకుని నిలబడి వ్యవసాయం చేసి పంట చేతకొచ్చే దశలో మొంతా తుఫాన్ ప్రభావం వల్ల రైతుల నష్టపోయారని వెంటనే రైతులని ఆదుకోవాలని రామ్ మనోహర్ నాయుడు డిమాండ్ చేశారు. వైఎస్ఆర్సీపీ మండలం అధ్యక్షులు చిట్టి జనార్ధన రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం , రైతు విభాగం అధ్యక్షులు బగ్గు అప్పారావు, రావాడ మోహనరావు, నీలంశెట్టి రామకృష్ణ, ధర్మాన సన్యాసినాయుడు ,రామినాయుడు , చక్రధర్, గుండ రమేష్, ఉంటపల్లి కృష్ణ, ఏనుముల జనార్ధన రావు,కర్రి రామకృష్ణ , సాధు గంగారావు, దుడ్డు గంగరాజు మార్కండేయ దుడ్డు గంగమ్మ , దుంగ సత్యనారాయణ, చల్ల బుచ్చిబాబు మరియు పిల్లటి సూర్యనారాయణ , రైతులు, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు యువత అందరూ పాల్గొన్నారు.

## తుఫాన్ నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**నరసన్నపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం నరసింగపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన వరి పంట పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్త కె. భాగ్యలక్ష్మి, (కేవీకే ఆమదాలవలస), పి. ఉదయబాబు,( ఏ ఆర్ ఎస్ రాగోలు) మండల వ్యవసాయ అధికారి సూర్య కుమారి పరిశీలించారు. పంట నష్టపోకుండా తీసుకోవలసిన చర్యలపై రైతులకు సూచనలు సలహాలు అందించారు. పంట నష్టాన్ని పరిశీలించి ప్రభుత్వాన్ని నివేదిక పంపుతామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు పంగ బావాజీ నాయుడు పాల్గొన్నారు.



## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**సంతబొమ్మాళి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలోని నౌపడ పంచాయతీ సీతానగరం గ్రామానికి చెందిన బచ్చల భీమారావు (55) గురువారం చేపల వేటకు వెళ్లి మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే సీతానగరం గ్రామ సమీపంలో పల్లం ఖానా వద్ద చాపల కోసం ఒక్క వలవేసి అదనంగా మరో వల వేస్తుండగా అదే వలకు కాలు చిక్కుకొని నీటిలో మునిగి మృతి చెందారు. ఈయన భార్య గతంలో చనిపోగా ఇద్దరు కుమారులు ఉన్నారు. అందరితో కలిసిమెలిసి ఉండే భీమారావు మరణ వార్త విని గ్రామస్తులకు కలిచివేసింది. సమాచారం తెలుసుకున్న నౌపడ పోలీస్ లు మృతి దేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు.

## రక్త దాతలే ప్రాణదాతలు..

### - ఎస్పీ మహేశ్వర్ రెడ్డి

**శ్రీకాకుళం, అక్టోబర్ 29, మేజర్‌న్యూస్:** జిల్లాలో కొనసాగుతున్న అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా, శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో మెగా ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, హాజరై, మెడికల్ క్యాంపు మరియు రక్తదాన శిబిరాన్ని లాంఛనప్రాయంగా ప్రారంభించారు.ఈ4క్రమంలో ముందుగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి రక్త దానం చేసి సిబ్బందిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ – “అమరవీరుల స్మారక ఉత్సవాల భాగంగా పోలీసు సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ మెగా ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నాం.పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవి, ఒత్తిడితో కూడుకున్నవి కావున ప్రతి సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం అత్యవసరం” అని అన్నారు.రక్తదానం ఒక మానవతా సేవ.మన రక్తం మరొకరి ప్రాణాన్ని రక్షించగలదు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేసి సమాజంలో సేవా స్ఫూర్తిని నిలబెట్టాలి,” అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, మహిళ పోలీసులు పాల్గొని రక్తదానం చేశారు.మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో వైద్య బృందం ద్వారా రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి.రెడ్ క్రాస్ మరియు జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది.రక్తదానం చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించి, రెడ్ క్రాస్ వారి ప్రశంస, పతకాలను ప్రధానం చేశారు. ఈ



కార్యక్రమం విజయవంతం కావడంలో భాగంగా జిల్లా పోలీస్ మెడికల్ యూనిట్, రెడ్ క్రాస్ సమితి,మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందాలకు ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కెవి రమణ,పి శ్రీనివాసరావు డీఎస్పీలు వివేకానంద,లక్ష్మణరావు, శేషాద్రి,రెడ్ క్రాస్ ఛైర్మెన్ జగన్మోహన్, పోలీసు యూనిట్ డాక్టర్ పోలీసు యూనిట్ డాక్టర్ సి హెచ్ విజయ కుమార్, పలువురు వైద్యులు,పోలీసు అధికారులు, సిబ్బంది,మహిళ పోలీసులు, హెూంగార్డులు, పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**– నవంబర్ 1న రాజ్యాంగ పరిరక్షణ సదస్సు**

**– డిహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జె .వి. ప్రభాకర్**



**విశాఖపట్నం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దాన్ని రక్షించుకోవాల్సిన కర్తవ్యం అన్ని వర్గాలపై ఉందని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పిఎస్ )రాష్ట్ర అధ్యక్షుడు జె.వి. ప్రభాకర్ తెలిపారు ..నగరంలోని రామా టాకీస్ రోడ్ లో గల అంబేద్కర్ భవన్ లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . రాజ్యాంగం– దళిత హక్కులు –బిజెపి విధానాలపై రాజ్యాంగ పరిరక్షణ సదస్సును నవంబర్1న నగరంలోని ద్వారక నగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆల్ ఇండియా దళిత రైట్స్ మూమెంట్ ( ఏఐడిఆర్ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి వి .ఎస్. నిర్మల్ ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి .సత్యనారాయణమూర్తి ,సిపిఎం జాతీయ కార్యవర్గ సభ్యుడు లోకనాథం, డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె .సుబ్బారావు అతిథులుగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. బిజెపి ,ఆర్ఎస్ఎస్ కు కేంద్రంలో పూర్తి మెజారిటీ వచ్చి ఉంటే ఇప్పటికే లౌకికవాదం ,ప్రజాస్వామ్యం లాంటి పదాలు రాజ్యాంగం నుంచి తొలగించేవారిని చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉన్న రాజ్యాంగ పీఠిక నుండి వాటిని తొలగించాల్సిన అవసరం లేదని పలుమార్లు సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని పేర్కొన్నారు. అయినా బీజేపీ ఆర్ఎస్ఎస్ మనువాద ప్రభుత్వం ఆగటం లేదని దుయ్య పెట్టారు .దేశంలో ఉన్న అన్ని మతాలు ,కులాలు, తెగలు, సంస్కృతుల చెందిన 140 మంది భారతీయులకు భారత రాజ్యాంగం సమాన హక్కులు కల్పిస్తే దీనికి భిన్నంగా హిందూదేశంగా మార్చాలనే ఆలోచన రాజ్యాంగాన్ని వ్యతిరేకమన్నారు. దేశంలో ఉన్న సంపదనంతా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్ర సాగుతుందని ప్రభుత్వ రంగ పరిశ్రమలు, సంస్థలు ప్రైవేటీకరిస్తున్నారని వండిపడ్డారు. దీనివల్ల రిజర్వేషన్లు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు తరతరాలగా అణచివేతకు గురవుతున్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీలను సమాన గౌరవం, సంపద, రాజ్యాధికారానికి దూరంగా ఉంచుతున్నారని చెప్పారు .ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని దోషులు తప్పించుకునే విధంగా 41(ఎ ) నోటీసులిస్తూ స్టేషన్ బెయిలు ఇచ్చి కేసులను నీరుగారిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్. రాజులు, కార్యదర్శి జి. రాంబాబు, ప్రతినిధులు బి .శ్రీనివాస్, పి. వీర్రాజు, ఆర్ సరస్వతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# విశాఖ పోర్టు కు భారీగా ఒప్పందాలు

**– ఇండియా మారిటైమ్ వీక్ ’2025 లో**

**– 39,216 కోట్లకు పైగా ఒప్పందాలు**




**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

మహారాష్ట్ర ముంబై వేదికగా ఇండియా మారిటైమ్ వీక్–2025. అక్టోబరు 27 నుంచి 31 వరకు జరుగుతున్న భారతదేశ సముద్ర రంగ సామర్థ్యాన్ని, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ప్రతిబింబించే ప్రధాన వేదికగా నిలుస్తోంది.ఈ వేడుకలో 100కి పైగా దేశాల ప్రతినిధులు పాలుపంచుకుంటున్నారు. పోర్టుల్లో మౌలిక సదుపాయాలు, షిప్ బిల్డింగ్, అంతర్గత జలమార్గాలు, గ్రీన్ షిప్పింగ్ వంటి రంగాల్లో భారత్ను అంతర్జాతీయ నౌకాయాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్చలు, సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి దుగరాజపట్నంలో మేజర్ పోర్టు కమ్ షిప్

బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటుకు రూ. 29,662 కోట్ల విలువైన ఒప్పందాలు చేసు కున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. ఇది భారత ప్రభుత్వం ‘మేక్ ఇన్ ఇండియా’ లక్ష్యానికి బలాన్ని చేకూర్చుతుంది. ఈ మేరకు విశాఖపట్నం పోర్టు అథారిటీ ప్రకటన విడుదల చేసింది.ఇండియా మారిటైమ్ వీక్–2025లో విశాఖ పోర్టు మొత్తంగా రూ.39,216 కోట్లకు పైగా ఒప్పందాలను కుదుర్చుకొని విలువైన పెట్టుబడులను ఆకర్షించింది.

# రోడ్లుపై ఆక్రమణలను యుద్ధ ప్రాతిపదికన తొలగించండి

**– జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**



నగరంలో పలు రోడ్లు, కాలువలు, పుత్పాతులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న ఆక్రమణలను తొలగించాలని జీవీఎంసీ అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన 2వ జోన్, 12వ వార్డు పరిధిలో గల ఆరిలోవ, పెదగదిలి సమీపంలో ఉన్న ఆక్రమణలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ నగరంలో పలుచోట్ల రోడ్లు, ఫుట్పాతులు, కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆరిలోవ పెదగదిలి సమీపంలో ఫుట్పాత్ ను ఆక్రమించి హోటల్ ను నిర్వహిస్తున్న సూర్య క్యాంటీన్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారి నుండి అపరాధ రుసుమును వసూలు చేయాలని , ఆ ఆక్రమణను వెంటనే తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ఆ ప్రాంతంలో రహదారులు, ఫుట్పాతులపై ఉన్న ఆక్రమణలను పూర్తిగా గురువారం సాయంత్రం లోగా తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. తదుపరి ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ వర్షంలో విధులు నిర్వహిస్తున్నప్పుడు ఎందుకు రైన్ కోట్లు, గ్లౌజులు వేసుకోలేదని , రైన్ కోట్లు, గ్లౌజులు ఇతర పనిముట్లు సరఫరా జరగలేదా అని కమిషనర్ ఆరా తీయగా, రైన్ కోట్లు, గ్లౌజులు అన్ని అందాయని, ఇకపై అన్ని జాగ్రత్తలతో విధులకు హాజరవుతామని కమిషనర్ కు పారిశుధ్య కార్మికులు తెలిపారు . ఆరోగ్యమే ప్రాధాన్యంగా మొదట మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అందుకు ప్రభుత్వం అందించిన యూనిఫారంలు, పనిముట్లు, ఇతర వ్యక్తిగత రక్షణ పరికరాలు తో జాగ్రత్తలు పాటిస్తూ తప్పనిసరిగా విధులు నిర్వహించాలని పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ సూచించారు. వర్షాలు విరివిగా పడుతున్నందున కాలువలలో వ్యర్థాలు చేరకుండా ఎప్పటికప్పుడు కాలువల లోని వ్యర్థాలను తొలగించాలని కమిషనర్ కార్మికులను ఆదేశించారు.




# తుఫాను బాధితులకు ఆర్థిక సహాయం



**ఆనందపురం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తర్లువాడ గ్రామపంచాయతీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పునరావాసంలో భాగంగా ప్రభుత్వం కల్పించింది. అందులో భాగంగా 13 మంది కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చొరవతో బాధిత కుటుంబాలకు గురువారం పందలపాక, తర్లువాడ పంచాయతీలకు 11000 రూపాయలు బాధిత కుటుంబానికి. నగదు అందజేశారు. ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక తాసిల్దార్ శ్రీను బాబు, చిక్కాల విజయబాబు, సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, పార్టీ ప్రెసిడెంట్ తాత్రాజు అప్పారావు, అప్పలరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఐఐఎం విశాఖలో ఫ్యాకల్టీ హౌసింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం చేసిన ఎంపీ శ్రీభరత్



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ విశాఖపట్నం క్యాంపస్‌లో గురువారం కొత్త ఫ్యాకల్టీ హౌసింగ్ కాంప్లెక్స్‌ను ఏం పి భరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సాంప్రదాయ పూజ గృహ సముదాయం యొక్క అధికారిక ప్రారంభోత్సవం జరిగింది. తరువాత చెట్టు నాటే కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథి ఐ. ఐ. ఏం.వి క్యాంపస్ పర్యటించి, ఆ తర్వాత ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రసంతగించారు.

## ఆరిలోవ తుఫాన్ బాధితులకు సాయం

**– ఎమ్మెల్యే వెలగపూడి, ఎమ్మార్వో పాల్ కిరణ్**



**ఆరిలోవ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** విశాఖ తూర్పు పరిధిలో గల ఆరిలోవ కొండవాలు ప్రాంతంలో తుపాన్ ప్రభావం వలన ఇల్లు దెబ్బ తిన్నకుటుంబాలు కు తోట గరువు హైస్కూల్ లో పునరావాసం ఏర్పాటు చేసి అందులో ఉన్న వారి ఒక్కొక్క కుటుంబానికి 3వేల రూపాయలును శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, చిన గదిలి తహసీల్దార్ పాల్ కిరణ్ అందజేశారు. ప్రతి కుటుంబానికి 25కేజీలు బియ్యం, కేజీ, కందిపప్పు, పంచదార, పాము ఆయిల్, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు, ఒక్కో కేజీ చేప్పున ఉచితంగా అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, టిడిపి నాయకులు గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, మద్దిలరాజశేఖర్, బుడుమూరి గోవింద్, ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పొలారావు, ముగడ రాజారావు, గాడు అప్పలనాయుడు,కెల్లా సత్యనారాయణ, మోదీ అప్పారావు,కేటరింగ్ రాజు,రేఖా జ్యోతి, కొండమ్మ,నాయకులు కార్యకర్తలు, రెవున్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# గండి పడ్డ శారదా నది ప్రాంతాన్ని పరిశీలించిన

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**: ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్**



**అచ్చుతాపురం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** రాంబిల్లి (కొత్తూరు) అక్టోబర్ 30, మొంథా తుఫాన్ సృష్టించిన భీభత్సాన్ని అంచనా వేయుటకు యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం 7 గ్రామాలు /ప్రాంతాలలో గురువారం ఉదయం స్థానిక శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. కలెక్టర్ కు ఎమ్మెల్యే విజయ్ కుమార్ తుఫాన్ సమయంలో తన నియోజకవర్గం రాంబిల్లి మండలం పరిధిలో గల 7 గ్రామాలలో జరిగిన నష్టాన్ని తెలియజేస్తూ నీటి మునిగిన ప్రాంతాలను చూపించడమైనది. ముందుగా రాంబిల్లి మండలం కుమ్మరాపల్లి, రజాల ప్రాంతంలో శారదా నదికి గట్టు తెగిన ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. నదికి గండి పడి గట్టు తెగిపోవడంతో ఒక్కసారిగా వరద నీరు పొలాల్లోకి ప్రవహించింది. దీంతో వరి పంటకు తీవ్ర నష్టం జరిగిందని అలాగే చేపలు, రొయ్యల చెరువులు కూడా నష్టం వాటిల్లింది జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,కు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఇంచార్జి ఆర్డీఓ శ్రీనివాస్, రాంబిల్లి ఎంపీడీఓ తహసీల్దార్ జయ మాధవి, శ్రీనివాసరావు, నీటి పారుదల శాఖ ఈ ఈ, డి ఈ లు, జిల్లా అగ్ని మపక అధికారి ఆర్. వెంకట రమణ, యలమంచిలి అగ్ని మపక అధికారి డి. రాంబాబు, పరవాడ డి ఎస్పీ విశ్వ స్వరూప్ రాష్ట్ర విపత్తుల స్పందన దళం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం విఫలం

**- మొంథా తుఫాన్ ప్రభావంతో పై ముంపునకు గురి అయినా ప్రాంతంలో పునరావాసం కల్పించుటలో కూటమి ప్రభుత్వం విఫలం**

**మునగపాక, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలం లో మునగపాక బొడ్డేడ ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో మొంథా తుఫాన్ పై ప్రెస్ మీట్ ద్వారా మాట్లాడుతున్న యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం



ప్రభుత్వం విఫలమైందని,రాంబిల్లి మండలంలోని కుమ్మరపల్లి రజాల,అగ్రహారం కట్టుబోలు మురకాడ, మర్రిపాలెం, ప్రజలకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని డిమాండ్ చేశారు, అలాగే అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డెడు ప్రసాద్ మాట్లాడుతూ మునగపాక మండలంలోని చూచుకొండ గణపర్తి మెల్లిపాక యాదగిరి పాలెం.... ప్రభుత్వాలు స్పందించే వెంటనే ప్రజలకు ముంపు ప్రాంతాలకు తగిన రీతిలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు గ్రామాల్లో ఎక్కడ కూడా ప్రభుత్వ అధికారి లేరని, సోషల్ మీడియాలో ఫోటోలు కు ఫోజులిస్తూ ప్రజల సమస్యలను తీర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు జడ్పిటిసిలు పెంటకోట సోమ సత్యనారాయణ, ధూళి నాగరాజు మండలం పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి ఆచ్చినాయుడు, కిషోర్ రాజు, వైసిపి నాయకులు దొడ్డి వరాహ, మొల్లేటి శంకర్, కాంగ్రేగుల జగన్, పల్లి అప్పలనాయుడు , పెంటకోట శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపుకురాలు వేలాది ఎకరాలు వరి పంట మునిగిపోయింది

**- నష్టపోయిన రైతులకు నష్టపరిహారం నష్టపరిహారం నష్టపరిహారం చెల్లించాలి ప్రభుత్వం చెల్లించాలి**



**అచ్చుతాపురం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలం, వై లోవ, మర్రిపాలెం, రజాల, కుమ్మరపల్లి గ్రామాలలో గత మూడు రోజులుగా, ముంత తుఫాన్ కారణంగా శారదా నది గట్లు గండిపడి, వేలాది ఎకరాలు వరి పంట పూర్తిగా మునిగిపోయి అన్ని విధాలుగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, సిఐటియు మండల కన్వీనర్, చందక రామకృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు, సమ్మెట్ల రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇంత నష్టం జరగడానికి కారణం, ఈ ప్రాంతంలో ఎన్ యు ఈ ప్రాంతంలో ఎన్ ఏ ఓ బి నిర్మాణం జరగడంతో శారదా నది వాటర్, సముద్రంలోనికి యధావిధిగా పోవడానికి వీలుగాక, ఈ నది పైన నిర్మాణ పనులు జరగడంతో, నీరు ఎక్కడ అక్కడ నిలిచిపోయి, వచ్చే ప్రవాహానికి గట్లు గండి పడటంతో ఇంత నష్టం జరిగిందని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రభుత్వానికి అనేకసార్లు మొరపెట్టుకున్న మా సమస్యలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పెద్ద మనసుతో, ఈ నష్టం పై సమగ్ర విచారణ జరిపి నష్టపోయిన రైతాంగాన్ని, ముంపుకు గురైనటువంటి పేదలను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**- ప్రగడ నాగేశ్వరరావు**



**మునగపాక, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలం లో మేలుపాక,యాదగిరి పాలెం గ్రామం లో మెంతా తుఫాన్ దాటికి పూర్తిగా నీట మునిగింది. ఈ నీట మునిగిన ప్రాంతంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వర రావు మాట్లాడుతూ యాదగిరి పాలెం గ్రామాన్ని పూర్తిగా ఆదుకుంటామని, త్వరలోనే క్షేత్రస్థాయిలో పూర్తిగా అధికారులు పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తారని, రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఈ వరద ముంపు బాధితుల పట్ల సానుకూలంగా ఉన్నారని, ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, రైతులు మరియు ప్రజలు ఎవరు అధైర్యపడకుండా ఉండాలని,అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు, అలాగే మునగపాక సబ్ స్టేషన్ దరి ప్రాంత రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దాడి శివ, విల్లూరి నూక నర్సింగరావు, ఆడారి లక్ష్మణరావు, ఆడారి మహేష్, కొరపాటి రాజశేఖర్, యాదగిరి రామునాయుడు, ఆడారి ఆదిమూర్తి, దంట్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న నారాయపురం వాగు



**అచ్యుతాపురం, ఆక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ కు వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. బుధవారం రాంబిల్లి మండలం, మామిడివాడ పంచాయతీ, నారాయణపురంలో శారదా నది నుండి వచ్చిన పాయ వాగు రహదారి పై నుండి పొంగి పొర్లుతుంది. అటువైపుగా వెళ్లే వాహనాలు అన్నీ నిలిచిపోయాయి. యలమంచిలి నుండి అచ్యుతాపురం మీదుగా విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ కు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సులు వెణుతిరిగాయి. దీనితో ప్రయాణికులు, వాహన చోదకులు రాకపోకల్లో అంతరాయం ఎదురుకున్నారు. పోలీసులు గస్తీ నిర్వహించి ప్రయాణికులకు, ప్రజలకు ఎటువంటి ఆపద కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రతి సంవత్సరం ఇదే తరహాలో ఇబ్బంది ఎదురుకుంటున్నట్లు స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజలు రాకపోకలు చేయడంలో అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావం

**- ఎర్రవరంలో ఆవు మృతి**

**- రైతు కుటుంబంలో తీవ్ర విషాదం**

**అచ్యుతాపురం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం, ఎర్రవరం: మెంథా తుఫాన్ తీవ్ర ప్రభావంతో ఎర్రవరం గ్రామానికి చెందిన రైతు గంగిరెడ్డి సత్యవతి కుటుంబానికి చెందిన ఎనిమిదో నెల గర్భిణి ఆవు గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. ఆవు మరణంతో రైతు కుటుంబానికి సుమారు 80 వేల రూపాయల ఆర్థిక నష్టం కలిగిందని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత పశుసంవర్ధక శాఖాధికారులకు సమాచారం అందించినట్లు వారు పేర్కొన్నారు.



# భారీ వర్షానికి కూలిన రెండు ఇల్లులు

**పాయకరావుపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను నేపద్యంలో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు మాసాహెబ్ పేట గ్రామంలో రెండు ఇల్లులు నేల కూలాయి. దీంతో బాధితులు జియ్యని కాసులమ్మ, కంకిపాటి సత్తిబాబు, కంకిపాటి రామాంజనేయులు ఇల్లులు కూలిపోవడంతో నిలువ నీడ లేక నిరాశ్రయులయ్యారు. అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు స్పందించి తమని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# మండలంలో అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభం



**పాయకరావుపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాయకరావుపేట మండలంలో అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాంపురం, వెంకటనగరం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ పర్యవేక్షణలో గురువారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు.




# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్



**పార్వతీపురం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** పార్వతీపురం పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద గల ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి తనిఖీ చేశారు. నెల వారీ తనిఖీలో భాగంగా గురువారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టరులో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతులు తక్షణం పూర్తి చేయాలి

**- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి మన్మధరావు**



**పార్వతీపురం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్ల దుస్థితిపై సిపిఐ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక బైపాస్ రోడ్ లో ఇటీవల కురిసిన వర్షాకాలం కారణంగా రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి,రోజూ వందలాది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కే.మన్మధరావు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తో కలిపి నిరసన చేపట్టారు, జిల్లా విప్తింగా రహదారులు అత్యంత ప్రమాదకరంగా మారాయని,గత మూడు నెలలుగా అధికారులు ప్రజల విన్నపాలను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. రోడ్ల మరమ్మతు పనులు మొదలుపెట్టినా సగం దాకా వదిలేసి కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు రోజూ ప్రమాదాల భయంతో ప్రయాణాలు చేస్తున్నారని, ఇప్పటికే ద్విచక్ర వాహనదారులు అనేక ప్రమాదాలకు గురయ్యారని సిపిఐ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని రహదారులను మరమ్మతు చేసి, రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని, లేదంటే సిపిఐ పార్టీ ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు. "ప్రజల ప్రాణాలు రాజకీయాల కంటే ముఖ్యం.ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఒక్క ప్రాణం అయినా పోతే, దానికి పూర్తి బాధ్యత పాలకులదే." అని అన్నారు. **సిపిఐ డిమాండ్లు:** పార్వతీపురం మండలంలోని ప్రధాన రహదారుల



తక్షణ మరమ్మతు చేపట్టాలి.గుంతలున్న రోడ్లపై తాత్కాలికంగా అయినా పూడిక పనులు చేయాలి.కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.రహదారి భద్రత కోసం రాత్రిపూట లైటింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సిపిఐ నేతలు తెలిపారు "ప్రజల సమస్యలపై మౌనం వహించే ప్రభుత్వం ఇకపై ఎట్టిపరిస్థితుల్లోనూ ఊరుకోలేము.ప్రజా ప్రయోజనాల కోసం పోరాటం కొనసాగుతుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇవి నాయుడు, ఆర్ వి ఎస్ కుమార్, గోపి నాయుడు, సమితి నాయకులు మరి సీతారాం, సింహాద్రి కుమార్, ప్రసాదు, రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవికుమార్ నాయకులు వికాస్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# గోతులు పూడ్చివేతకు చర్యలు చేపట్టిన సర్పంచ్ రాంబాబు

**- ఖడ్గవలస జంక్షన్ లో గ్రావెల్ వేసి గోతులు పూడ్చివేత**

**- సర్పంచ్ అంబటి రాంబాబుకు అభినందనల వెల్లువ**

**- వాహన చోదకులకు తొలగిన ఇబ్బందులు**

**గరుగుబిల్లి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** పార్వతీపురం శ్రీకాకుళం ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో రహదారి మధ్యలో ఏర్పడిన గోతులను పూడ్చి వేసేందుకు సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) గురువారం తగు చర్యలు చేపట్టారు. ప్రధాన రహదారి పరిధిలోని ఖడ్గ వలస జంక్షన్ లో భారీ గోతులు ఏర్పడడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండేవారు. అదే విధముగా ఏమాత్రం వర్షం కురిసినా రహదారి మధ్యలోని గోతుల్లో వర్షం నీరు నిలిచిపోతుండ డంతో రహదారి మీదుగా ప్రయాణిం చే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందు లకు గురవుతుండడంతో సంతోష పురం సర్పంచ్ అంబటి రాంబాబు గోతులను పూర్తి చేసేందుకు అవసర మైన చర్యలు చేపట్టారు.గోతులు పూడ్చి వేసేందుకు గ్రావెల్ ను గోతుల్లో వేసిన అనంతరం జెసిబితో చదును చేశారు.ప్రస్తుతం గోతులను పూడ్చివేసేందుకు సర్పంచ్ అంబటి రాంబాబు అవసరమైన చర్యలు చేపట్టడంతో వాహన చోదకులకు ఇబ్బందులు తొలగాయని పలువురు తెలిపారు. పార్వతీపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో గోతులు పూడ్చివేసేందుకు చర్యలు చేపట్టడంతో సర్పంచ్ రాంబాబును పలువురు అభినందించారు.



# తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోళ్లు చేస్తుంది

**- వరద ప్రమాదం జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలి - తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి - మార్కెట్ కమిటీ ద్వారా పత్తి కొనుగోలు - మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



**మక్కువ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** తుఫాను కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు. గురువారం నాడు ఆమె వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇటీవల సంభవించిన ముంథా తుఫాన్ కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ ద్వారా వరద నీరు విడుదల చేసే సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ప్రమాదం జరగకుండా భద్రత చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్‌లో ప్రస్తుత నీటిమట్టం, ఇన్‌ఫ్లో ,ఔట్‌ఫ్లో వివరాలు ఇంజనీరింగ్ అధికారులను తెలుసుకున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత సాగునీటి అవసరాలు, భవిష్యత్ నీటి వినియోగ ప్రణాళికలపై ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవల సంభవించిన ముంథా తూఫాన్ వలన పంటలు నష్టపోయిన రైతులుకు పూర్తిగా న్యాయం చెయ్యాలని అధికారులు ఆదేశించారు. పత్తి రైతులకు గిట్టిబాటు కల్పించే విధంగా సాలూరు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వమే పత్తి కొనుగోలు చేస్తామని ఆమె తెలిపారు. పంట నష్టాలపై పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హాస్టల్, ఆశ్రమ పాఠశాలలు, ఇతర విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థుల అర్యోగం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె వెంట మక్కువ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు లతో పాటు మక్కువ , తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. అలాగే తహసిల్దార్ కె భరత్ కుమార్, ఎంపీడీవో, ఎన్ అర్జునరావు తదితరుల అధికారులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధితులకు సరుకులు పంపిణీ



**పాలకొండ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలం బాసూరు గ్రామంలో మట్టి గోడలు, పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న వారికోసం ముందస్తుగా వారిని సురక్షితమైన పక్కభవనం లోనికి మార్చుతూ వారికి నిత్యవసర సరుకులు అయిన బియ్యం పప్పులు నూనె పంచదార ఇతరత్రా సరుకులు గౌరవ పాలకొండ సబ్ కలెక్టర్ మరియు సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వప్నిల్ పవార్ , పాలకొండ మండల పరిషత్ అధ్యక్షులు బొమ్మాలి భాను సుధాకర్ బాధితులకు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాలకొండ తాసిల్దార్ రాధాకృష్ణ ,సన్యాసిరావు , గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి గురు నాయుడు , గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ప్రతినిధి జనసేన నాయకులు లంక అప్పలనాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ ముంజేటి త్రినాథ్ , పెద్ద కోటిపల్లి,జనసేన నాయకులు సిపాన తిరుపతిరావు , జామి అనిల్ , రెవెన్యూ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం



**పాచిపెంట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను ప్రభావం వలన జరిగిన పంట నష్టాలను కృషి విజ్ఞాన కేంద్రం రాస్తా కుంత భాయ్ శాస్త్రవేత్తల బృందం పాచి పెంట మండలంలో మోసూరు మరియు తాడూరు గ్రామాలలో గురువారం పరిశీలించారు. ఈ శాస్త్రవేత్తల బృందంలో సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ అమృత వీణ, పశు సంహోర్దిక శాఖ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ అను, హొామ్ సైన్స్ శాస్త్రవేత్త వై ఉమా జ్యోతి పాల్గొన్నారు. సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ తో కలిసి తుఫాను వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. గింజ మొలకెత్తకుండా రంగు మారకుండా ఉండాలంటే ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచ్చికారి చేసుకోవాలని సూచించారు. ప్రతి పంట లో నీరు తీసివేసి 25 కిలోల యూరియా, 15 కిలోల పటాస్ వేసుకొని, ప్రాఫి కొనజోల్ ఒక మిల్లీ లీటర్, ఇమిడా క్లోప్రేడ్ 0.4 మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. వరి పంటకు అవసరాన్ని బట్టి సస్యరక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గోపాలకృష్ణ, ప్రకృతి వ్యవసాయ పరిశీలకులు సురేష్ పాల్గొన్నారు

# పంట నష్టం ప్రాధమిక అంచనా వేసిన వ్యవసాయ శాఖ అధికారులు



**సీతానగరం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలలో మొంథా తుఫాన్ వల్ల పంట నష్టం ప్రాధమిక అంచనా 29 ఎకరాలు అంచనా వేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు ఇప్పటికే గ్రామ స్థాయిలో పర్యటన చేశారని కోటసీతారాం పురం, పెదఅంకాలం, గుచ్చిమి, జోగింపేట సందర్శన చేసి నీటి ఉద్రుతి ఎక్కువగా లేదని వరి పంట గింజ గట్టిపడి కోతకు సిద్ధం గా ఉండడం వల్ల ఎక్కువ నష్టం వాటిల్లలేదని , వరి పరిశీలన లో భాగంగా 33శాతం కన్నా పంట నష్టం తక్కువ గా ఉన్నట్టు నిర్ధారణ చేసి రానున్న రోజుల్లో ఎండ ఎక్కగానే పణలు అరబెట్టాలి అని మొలకకు రంగు మారకుండా 50గ్రాముల ఉప్పు లెటర్ నీటికి కలిపి పనల పై పిచకారి చెయ్యాలని అలాగే వరి పంట వాలిన చోట నిలబెట్టమని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయకులు చింతాడ వినయ్. శర్మ. రాకేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# కోటి రూపాయల చెక్కును అందజేసిన ఎస్పీ

**శ్రీకాకుళం, అక్టోబరు 30, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పోలీసు హెడ్ కానిస్టేబుల్ పి. జగదీష్ రావు గత జూన్ నెలల్లో టెక్కలి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించగా, ఆయన కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పోలీస్ శాలరీ ప్యాకేజీ కింద కల్పించిన వ్యక్తిగత ప్రమాద బీమా మేరకు ఒక రూ.1 కోటి రూపాయలు మంజూరు చేశారు. ఈ నగదు చెక్కును జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, చెక్కును మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు (కుమారునికి) శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాలరీ ప్యాకేజీ ద్వారా లభించే లబ్దిలను జిల్లా పోలీసులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి సూచించారు.ఈ పథకం పోలీసు అధికారులు,సిబ్బంది మరియు వారి కుటుంబాలకు ప్రమాద,అత్యవసర సమయాల్లో భరోసా కలిగించే విధంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ తమ ఖాతాలను ఈ పోలీసు శాలరీ ప్యాకేజీ నకు అనుసంధానం చేసుకోవాలని అన్నారు.ఈ విధమైన ప్రమాద బీమా పథకాలు పోలీసు సిబ్బంది కుటుంబాలకు భవిష్యత్తు భద్రతను అందిస్తాయని అన్నారు.పోలీసు సిబ్బంది సమాజ భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తుంటారు అని, విధుల్లో ఉన్నప్పుడు లేదా డ్యూటీ సమయంలో సంభవించిన ప్రమాదాల్లో మేము వారి



కుటుంబాలకు ఇటువంటి భీమా సేవలు బాధిత కుటుంబానికి అండగా ఉంటాయిని తెలిపారు . స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి సంస్థలు పోలీసు సిబ్బందికి ఆర్థిక భద్రత కల్పించడంలో భాగస్వామ్యం కావడం అభినందనీయం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కెవి రమణ, పి.శ్రీనివాసరావు, పోలీసు కార్యాలయం ఏవో గోపినాథ్, బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ గోవింద్ కుమార్ సింగ్,శాఖ మేనేజర్ సతీష్ కుమార్, మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విధులకు గైర్హాజరైన వైద్యాధికారిపై చర్యలు

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి హైమావతి**




**రావికమతం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** విధులకు గైర్హాజరవుతున్న కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఉదయకుమార్ పై చర్యలు తీసుకొనున్నమని జల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి హైమావతి తెలిపారు. గురువారం ఆమె కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి సురేఖ మాత్రమే విధుల్లో ఉన్నారు. రెండవ వైద్యాధికారి ఉదయకుమార్ ఎక్కడ అని అడిగారు, లీవ్ లో ఉన్నారా అని ప్రశ్నించారు. దీనికి సిబ్బంది నుంచి ఎటువంటి సమాధానం లేదు . ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విధులకు డుమ్మాకొట్టడం పై చర్యలు తీసుకుంటామని చెప్పారు. తుఫాన్ నేపథ్యంలో అంటురోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని. ఏజెన్సీ ప్రాంతంలో హై రిస్క్ గర్భిణీలను ప్రసవానికి వారం రోజులు ముందుగానే ఆరోగ్య కేంద్రంలో జాయిన్ చేయాలని ఆదేశించారు.

## తుఫాన్ బాధితులకు బియ్యం పంపిణీ



**రావికమతం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** తుఫాన్ బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. మండలంలో తుఫాన్ షెల్టర్ లో తలదాచుకున్న 34 కుటుంబాలకు గురువారం సాయంత్రం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. వీరందరికీ వంట నూనె కందిపప్పు బంగాళదుంపలు ఒక్కొక్క కిలో చొప్పున ఆయా గ్రామాల రేషన్ డిపోలలో ద్వారా అందజేస్తామని తెలిపారు. నియోజవర్గంలో తుఫానుకు మరింత అద్వానంగా తయారైన రోడ్ల దుస్థితి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. సాధ్యమైనంత త్వరలో రోడ్లు అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోమటి శంకర్రావు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, తాసిల్దార్ అంబేద్కర్ , మండల ప్రత్యేక అధికారి సుజాత, ఎండిఓ మహేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు

## తుఫాను నష్టాలపై ధర్మాన కృష్ణదాస్ ఆందోళన



**నరసన్నపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మెంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో జరిగిన నష్టాలపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులు, రీజనల్ కోఆర్డినేటర్లతో ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పాల్గొన్నారు. తుఫాను వల్ల రైతులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పంట నష్టాల అంచనా, సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ధర్మాన విమర్శించారు. తక్షణ ఉపశమన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకించాలి తుఫాను నష్టాలపై పార్టీ అధ్యక్షులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా వైద్య రంగాన్ని బలహీనపరిచే ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 11వ తేదీన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న “కోటి సంతకాల సేకరణ అనంతరం ఉద్యమం”ను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు, కార్యకర్తలను ఆయన కోరారు. ప్రజా వైద్య హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## తుఫాను వల్ల నష్టపోయిన తమలపాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటాం

**– టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు**



**పాయకరావుపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మోంథా తుఫాన్ వల్ల నష్టపోయిన తమలపాకు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా న్యాయం చేకూర్చే విధంగా ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు రైతులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు టిడిపి నాయకులు,హార్టికల్చర్ అధికారి సాయి ప్రియ,వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల బృందం సత్యవరం తదితర గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న తమలపాకు తోటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాలు బాబు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంకిపాటీ వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, మజ్జూరి నారాయణరావు,తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,సత్యవరం గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డాది వాసు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలలో పోలీసు సేవలు



**మునగపాక, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో, చూచుకొండ, గణపర్తి, మెల్లిపాక, యాదగిరి పాలెం, తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలకు కారణంగా వరదల నేపథ్యంలో ప్రజల రక్షణ కోసం పోలీసులు, రాత్రి పగలు కృషి చేస్తున్నారని ఎస్ పి తుహిన్ సినహా అన్నారు, పోలీస్ యంత్రాంగం, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది స్థానిక ఎస్సై పి ప్రసాదరావు నేతృత్వంలో పోలీసు సిబ్బంది పనిచేస్తున్నారని, గత రెండు రోజులు రోడ్డుకు అడ్డంగా పడిపోయిన భారీ చెట్లను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ప్రయాణించుటకు ఇబ్బందులు లేకుండా చేశారని ప్రజలు ఎస్పీ తుహిన్ సినహా కి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పి సత్యనారాయణ, ఎంపీడీవో ఎం ఉషారాణి తదితరులు పాల్గొన్నారు

## నకిలీ లింక్‌లు, ఫిషింగ్ కాల్స్, హానికరమైన యాప్‌లు, ఆన్‌లైన్‌లో షాపింగ్ పై ఫ్లిప్‌కార్ట్ సిఫార్సు

**విశాఖపట్నం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** భారతదేశంలో కోట్లాది మందికి ఆన్లైన్ షాపింగ్ సహజంగా మారుతుందని జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం కూడా అని మార్గదర్శకాలను ఫ్లిప్‌కార్ట్ అకౌంట్‌ను రక్షించుకోవడానికి, అలాగే మీ డేటా మరియు గోప్యతను భద్రపరచడానికి తీసుకోవచ్చిన సులభమైన, ప్రభావవంతమైన చర్యలను వివరించింది. అనుమానాస్పద లింక్‌ను ఎదుర్కొంటున్నా లేదా ఎలాంటి సందేహాస్పద కాల్‌ని హ్యాండిల్ చేస్తున్నా, సైబర్ భద్రతను ఎల్లప్పుడూ ఎలా కాపాడుకోవాలో ఫ్లిప్కార్ట్ వివరిస్తోంది. మోసపూరిత కాల్స్ మరియు సోషల్ ఇంజనీరింగ్‌కు జాగ్రత్త వహించండి: ఎవరైన ఫ్లిప్‌కార్ట్ నుండి కాల్ చేశారని చెప్పి, యాప్ ఇన్స్టాల్ చేయమని లేదా వ్యక్తిగత సమాచారం (ఓటిపి, పిన్, సివివి) చెప్పమని అడిగితే, వెంటనే కాల్ కట్ చేయండి. ఫ్లిప్‌కార్ట్ ఈ విధమైన వివరాలను ఎప్పుడూ అడగదు అన్నారు. అతి తక్కువ ఆఫర్లకు మోసపోవద్దు అని, ఎస్ఎంఎస్, ఈమెయిల్ పాప్-అప్‌లలో హానికరమైన లింక్‌ల పట్ల జాగ్రత్త వహించాలని, ధృవీకరించబడిన ప్లాట్‌ఫామ్‌లను మాత్రమే నమ్మాలని, నకిలీ యాప్ లేదా వెబ్‌సైట్ సంకేతాల కోసం తనిఖీ చేయాలని, ఖాతాను బలోపేతం చేసుకోండి మరియు రక్షించుకోండి అని ఫ్లిప్కార్ట్ ప్రతినిధులు చెప్పారు. పరికరం (డివైజ్)ని చెక్ చేయండి అని, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే తెలియజేయండి అని సూచించారు.

# ముంపు బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం



**: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**: రాంబిల్లి మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన**

అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 30, మేజర్ న్యూస్: జిల్లాలో ముంపు ప్రాంత బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. మొంథా తుఫాన్ సృష్టించిన భీభత్సాన్ని అంచనా వేయుటకు యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం 7 గ్రామములు /ప్రాంతాలలో గురువారం ఉదయం స్థానిక శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. కలెక్టర్ కు ఎమ్మెల్యే విజయ్ కుమార్ తుఫాన్ సమయంలో తన నియోజకవర్గం రాంబిల్లి మండలం పరిధిలో గల 7 గ్రామాలలో జరిగిన నష్టాన్ని తెలియజేస్తూ నీట మునిగిన ప్రాంతాలను చూపించడమైనది. ఈ పర్యటన లో బాగంగా ముందుగా కొత్తూరు గ్రామంలో శారదా నది జలాశయం కాలువ తెగి గోరిపోడ -కొత్తూరు వెళ్ళే మార్గమున నీటిమయం అవ్వడాన్ని పరిశీలించారు. అనంతరం యలమంచిలి - గాజువాక రహదారిలో నారాయణపురం వద్ది శారదా నది ప్రధాన కాలువ రహదారి పై నుండి ప్రవహించడాన్ని పరిశీలించారు. అనంతరం మర్రిపాలెం గ్రామము మధ్యలో నీటితో మునిగిపోయిన పంట పొలాలను పరిశిలించారు. అనంతరం రజాల వద్ద గండి కొట్టబడిన ప్రదేశాన్ని, కొప్పుగొండపాలెం వద్ది వరద నీరు పోకుండా అడ్డుపడిన వ్యర్థాలను వెంటనె తొలగించి సమస్య పరిష్కరించాలని ఎంపీడీఓ ని ఆదేశించారు. ఈ కార్యమమున అనకాపల్లి ఇంచార్జి ఆర్డీఓ శ్రీనివాస్, రాంబిల్లి ఎంపీడీఓ తహసీల్దార్ జయ మాధవి, శ్రీనివాస రావు, నీటి పారుదల శాఖ ఈ ఈ జయ సూర్యం, డి ఈ సాయి ప్రశాంతి, జిల్లా అగ్ని మపక అధికారి ఆర్. వెంకట రమణ, యలమంచిలి అగ్ని మపక అధికారి డి. రాంబాబు, పరవాడ డి ఎస్పీ విశ్వ స్వరూప్ రాష్ట్ర విపత్తుల స్పందన దళం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కాంప్లెక్స్ లో నీరు నిలిచిపోకుండా చూస్తా

**: ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 30, మేజర్న్యూస్:** గత మూడు రోజులుగా మెంధా తుఫాను భారీ వర్షాల వల్ల అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ లో నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకొని పర్యవేక్షించిన అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు మరియు జీవీఎంసీ కమిషనర్ తో చర్చించి అతి త్వరగా ఈ సమస్య పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్, ఇతర ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు వద్ద వరద నీటిలో చిక్కుకున్న కుటుంబాన్ని ఒడ్డికి చేర్చిన ఎన్డీఆర్ఎఫ్ బృందం



**అచ్చుతాపురం, అక్టోబర్ 30, మేజర్న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో.రాంబిల్లి మండలం కొత్తూరు వద్ద శారదా నది వరద నీటిలో చిక్కుకున్న కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ఎస్డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో కాపాడున ఎస్డిఆర్ఎఫ్ బృందాలు. విజయ్ కుమార్ సంఘటనా స్థలంలో దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు . అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే వీరిని సురక్షిత ప్రాంతానికి పంపించారు.

# నారీ శక్తి మహిళా సంఘం అధ్యక్షురాలిగా వాణిశ్రీ

**అచ్చుతాపురం, అక్టోబర్ 30, మేజర్న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం వెంకటాపురం శ్రీ కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రం నందు జరిగిన కార్యక్రమంలో నారీ శక్తి మహిళా సంక్షేమ భరోసా సంఘం అధ్యక్షురాలిగా కేశవభట్ల వాణిశ్రీ గారిని నియమించిన నారీ శక్తి మహిళా సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ ఈ సందర్భంగా నారీ శక్తి మహిళా సంక్షేమ భరోసా సంఘం అధ్యక్షురాలుగా కేశవభట్ల వాణిశ్రీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ మహిళ నారీ శక్తి మహిళా భరోసా సంఘానికి అధ్యక్షురాలుగా నియమించిన కర్రి వెంకటరమణకి ధన్యవాదాలు తెలుపుతూ మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి ,ఐక్యతకు నా సాయి శక్తుల కృషి చేస్తానని ప్రతి మహిళ ఈ నారీ శక్తి భరోసా సంఘంలో స్వచ్చందంగా జాయిన్ అయి సంఘం అభివృద్ధికి సహకరించాలని తెలిపారు సభ్యత్వం కొరకు 9110356182/ 8500635995 కు కాల్ చేసి సంప్రదించి వలసిందిగా తెలిపారులి.



# శారదా నది నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న

**: ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి ,అక్టోబర్ 30, మేజర్న్యూస్:** గత మూడు రోజులుగా మెంధా తుఫాను భారీ వర్షాల కారణంగా రైవాడ జలాశయం గరిష్ట నీటిమట్టం చేరువలో ఉన్నందున జలాశయం స్పిల్ వే మూడు గేట్లు తెరిచి వరద నీటిని శారద నది లోనికి విడిచి పెట్టడం జరుగుతోంది. దీని కారణంగా ముంపుకు గురైన అనకాపల్లి శారద ఘాట్ని పర్యవేక్షించి, ఈ ఘాట్ ని అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు విషయాలపై సూచనలు అందించారు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ చక్రవర్తి, ఇతర ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి బోధనతో విద్యార్థుల విద్యాభివృద్ధి



నరసన్నపేట అక్టోబర్ 30 మేజర్ న్యూస్: నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి తామరపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు అందించారు. వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు సూచిక రుచిగా భోజనాన్ని అందించాలని అన్నారు. అనంతరము ఉపాధ్యాయులతో రివ్యూ నిర్వహించి బోధన మెరుగుదలకు, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులందరూ కలిసికట్టుగా పనిచేయాలని, విద్యార్థుల ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాత్రి పడ్డ వర్షానికి మోసయ్య పేట పంచాయతీలో ఇల్లులు మునిగిన వరుసపు నీరు



**అచ్చుతాపురం, అక్టోబర్ 30, మేజర్న్యూస్:** మండలంలో మోసయ్యపేట పంచాయతీలో ఉన్న ఇల్లులు అన్ని డ్రైనేజీలు సమంగా లేకపోవడంతో వరసపు నీరుతో ఇల్లులు అన్ని డ్రైనేజీలో సమంగా లేకపోవడంతో వరసపు వరసపు నీరు చెరువుల మారింది ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడడం గమనించిన గ్రామ సర్పంచ్ పంచదారల పైడ్రాజు మోసయ్యపేట సెక్రటరీ శ్రీనివాసు వైస్ సర్పంచ్ పుర్రె శ్రీనివాసరావు కూటమి నాయకులు అంతా కలిసి కాలవలోను శుభ్రం చేయించి బయటకు వెళ్లే విధంగా కాలువలు తీశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# తుఫాన్ కు నష్టపోయిన రైతులు

**- వ్యవసాయ రుణాలన్నీ మాఫీ చేయాలి**

**: మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**



**రావికమతం, అక్టోబర్ 30, మేజర్న్యూస్:** మొంథా తుఫాన్ కు నష్టపోయిన రైతులు బ్యాంకులో తీసుకున్న రుణాలను బే షరతుగా మాఫీ చేయాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. బుచ్చయ్య పేట మండలంలో తుఫాన్ కు నష్టపోయిన వివిధ గ్రామాలలో వరి చెరుకు తదితర పంటలను వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. పంటలు కాపుకొచ్చి ఇళ్లకు చేరే నేపథ్యంలో తుఫాన్ సంభవించడం తో రైతులు కోలుకోలేని నష్టాల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు . తక్షణం పంట నష్టాన్ని అంచనా వేసి ఆర్థిక సాయం పంపిణీ చేయాలని, రుణాలు రీ షెడ్యూల్ వలన రైతులు కష్టాల నుంచి బయటపడే అవకాశం లేనందున పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 5వేల ఎకరాల్లో ఉద్యానవన, వాణిజ్య పంటలు నీట మునిగేయన్నారు.బి ఎన్ రోడ్ లో వడ్డాది, విజయరామరాజుపేట గ్రామాల వద్ద కూలిపోయిన బ్రిడ్జిలను వెంటనే పునరుద్దించకపోవడం ప్రభుత్వ చేతగానితనమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వసతి గృహం భవనం నిర్మాణం చేయాలి

**: ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** నూతన వసతిగృహం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్మాణం చేపట్టాలని ఆ శాఖ అధికారులకు సూచించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ .గురువారం జీవీఎంసీ 82 వ వార్డు స్థానిక విజయరామరాజుపేట లోగల నేతాజీ సుభాష్ చంద్రబోస్ హాస్టల్ సందర్శించిన అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ హాస్టల్లో ఉన్న వసతులను పరీక్షించి, హాస్టల్ నిర్మించి చాలా సంవత్సరాలు అయినందున పునర్నిర్మాణం కొరకు నిధులు మంజూరు కాగా, నిర్మాణం యొక్క ప్లాన్ అధికారుల నుండి తెలుసుకొని దృఢంగా నిర్మించాలని, మంచి వసతులు కల్పించాలని, అలాగే పిల్లలు శరీర వికాసం కోసం క్రీడా ప్రదేశం కూడా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు స్థానిక 82 వ వార్డు కూటమి నాయకులు పాల్గొన్నారు.ఖ

## చెరకు రైతులకు మద్దతు ధర పెంపు

**విశాఖపట్నం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** రైతు అనుకూల చర్యల్లో భాగంగా యోగి ప్రభుత్వం 2025-26 క్రషింగ్ సీజన్‌కు చెరకు ధరలో క్వింటాల్‌కు రూ. 30 పెరుగుదలను ప్రకటించింది. కొత్త రేట్లు ప్రారంభ రకాలకు క్వింటాల్‌కు రూ.400 మరియు సాధారణ రకాలకు రూ. 390గా నిర్ణయించబడ్డాయి. దీని వలన చెరకు రైతులకు దాదాపు రూ. 3,000 కోట్ల అదనపు ప్రయోజనం లభిస్తుందని ఉత్తరప్రదేశ్ చెరకు అభివృద్ధి మరియు చక్కెర పరిశ్రమ మంత్రి లక్ష్మీ నారాయణ్ చౌదరి తెలిపారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హయాంలో చెరకు ధరల పెంపు ఇది నాల్గవసారి రైతుల ఆదాయాలను బలోపేతం చేయడం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతుల కష్టాన్ని గౌరవించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెరకు అభివృద్ధి మరియు చక్కెర పరిశ్రమ మంత్రి లక్ష్మీ నారాయణ్ చౌదరి అన్నారు. “చెరకు రైతులు ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. వారి ఉత్పత్తులకు న్యాయమైన మరియు సకాలంలో చెల్లింపు అందేలా చూసుకోవడం మా దృఢ నిబద్ధత” అని ఆయన అన్నారు. ప్రభుత్వ రికార్డును హైలైట్ చేస్తూ, యోగి పరిపాలన ఇప్పటివరకు చెరకు రైతులకు రూ. 2,90,225 కోట్లు చెల్లించిందని చౌదరి పేర్కొన్నారు.

## 3 ఇన్ 1 సూపర్ అకౌంట్ ప్రారంభించిన కోటక్ 811

**విశాఖపట్నం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** భారతదేశంలో ప్రముఖ డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫాం అయిన కోటక్ 811.. తాజాగా తన 3 ఇన్ 1 సూపర్ అకౌంట్‌ను ప్రారంభించింది. ఇది ఒక సేవింగ్స్ అకౌంట్‌గా, ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా, సూపర్.మనీతో కూడిన ఒక సురక్షితమైన క్రెడిట్ కార్డుగా అన్నీ ఒకచోటే లభిస్తాయి. సులభంగా డిజిటల్ ఆర్థిక టూల్స్ కావాలనుకునే భారతీయుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. వారి కోసమే ఇది రూపొందింది. ఇందులో జీతాలు వచ్చే వ్యక్తులు, డిజిటల్ స్థానికులు, విద్యార్థులు, తొలిసారి ఉద్యోగాల్లో చేరినవారు.. ఇలా అందరూ ఉంటారు. చిన్నగా మొదలు పెట్టి, నియంత్రణలో ఉండి, తమ డబ్బుతో మరింత సాధిస్తారు. ఈ 3 ఇన్ 1 సూపర్ అకౌంట్ వారి అవసరాలు సులభంగా తీరేలా రూపొందింది. ఈ సందర్భంగా కోటక్ 811 అధినేత మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ 3 ఇన్ 1 సూపర్ అకౌంట్‌తో ఆదా, ఖర్చు, రుణాలు అన్నీ ఒకచోటే దొరుకుతాయన్నారు. కాగితాలతో పని, సంక్లిష్టత లేకుండా డబ్బు నిర్వహించాలనుకునే వారికి ఇది సరిపోతుందన్నారు. ఇది చాలా సులభం, సురక్షితం, రోజు వారీ అవసరాల కోసం డిజైన్ చేసినదని తెలిపారు.

## ఉధృతంగా ప్రవహించే గెడ్డవాగులు దాటొద్దు...

**: రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



**డుంబ్రిగుడ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** ఉధృతంగా ప్రవహించే గెడ్డవాగులను దాటోదని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావం వల్ల గెడ్డవాగులు ఉప్పొంగి ప్రవహించడం వల్ల కితలాంగి కాజ్వే కొంత కొట్టుకుపోవడంతో గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల ఏకధాటిగా గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు గెడ్డవాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని చెప్పారు. దీంతో ఇదే కాజ్వేకి పోయే ఆయా గ్రామాల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉధృతంగా కాజ్వే పైకి ప్రవహించే గెడ్డవాగులను దాటోదని చెప్పారు. అత్యవసరమైనప్పుడు ఆయా పంచాయితీల అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. పూర్తిగా గెడ్డవాగులు తగ్గుముఖం పడితేనే గెడ్డవాగులు ఉన్న ఆయా గ్రామాల గిరిజనులు బయటకు రావాలన్నారు. తుపాన్ కారణంగా నష్టపోయిన బాధితులకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. వరద తాకిడికి కొంత కొట్టుకుపోయిన కాజ్వేకి మరమ్మత్తులు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాలు డైరెక్టర్ సుబ్బారావు, అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, అరకు పార్లమెంట్ టి యు ఎన్ టి యు సి స్వామి, మాజీ ఎంపీపీ దన్నే రావు, మాజీ సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు భాస్కరరావు, కించుమండ మాజీ సర్పంచ్ పొత్తి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## లక్ష్మీపురం వాగు పై వంతెన నిర్మించండి

**- తమ్మంగుల, కుడుము సారి పంచాయతీ ల ప్రజల రహదారి సమస్య పరిష్కరించండి**

**- తమ్మంగుల సర్పంచ్ లక్ష్మయ్య**

**- కుడుము సారి వార్డు సభ్యుడు సింహాచలం**

**చింతపల్లి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** లక్ష్మీపురం (గొర్రెల మెట్ట) వాగు దాటేందుకు తమ్మంగుల, కుడుము సారి పంచాయతీల ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ, ఇన్ని కావని తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, కుడుము సారి పంచాయతీ వార్డు సభ్యుడు బోండా సింహాచలం అన్నారు. గురువారం వారు



మాట్లాడు తూ ఈ రెండు పంచాయతీల లోని పలు గ్రామాలకు ఆధార మైన లక్ష్మీపురం (గొర్రెల మెట్ట) వంతెన నిర్మాణం చేపట్టక పోవడంతో వర్షాలు కురిసిన ప్రతిసారి ప్రమాద భరిత వాగు దాటేందుకు ఈ రెండు పంచాయతీ ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. నిత్యవసర సరుకుల కోసం వారపు సంతలకు వెళ్లాలన్నా, అత్యవసర సమయంలో ఆసుపత్రులకు వెళ్లాలన్నా ఈ వాగు పై వంతెన లేకపోవడం వలన వర్షాల సమయంలో వాగు ఉధృతి కారణంగా సాహసం చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఏ ప్రభుత్వం మారిన ఈ సమస్య పరిష్కారంలో చొరవ చూపడం లేదని వారు ఆరోపించారు. ఈ రెండు పంచాయతీల ప్రజలకు ముఖ్యమైన సమస్య ఈ వంతెన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారు లు స్పందించి వంతెన నిర్మాణా నికి చొరవ చూపాలని వారు కోరుతున్నారు. ఈ క్రమంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా వాగు ఉధృతి దృష్ట్యా వాగు దాటే వాహనా లకు జాగ్రత్తగా వెళ్ళమని సూచనలు చేస్తున్న తమ్మంగు ల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య.

## నియోజకవర్గంలో కొత్తగా 11 పోలింగ్ బూతులు



**అరకులోయ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గంలో కొత్తగా 11 పోలింగ్ బూతులు ఏర్పాటు చేసినట్టు పాడేరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)ఎంవీఎస్. లోకేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ భవనంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాడేరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్. లోకేశ్వరరావు మాట్లాడుతూ 1200 ఓట్లు ఉన్న పోలింగ్ బూతుల స్థానంలో అదనపు పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఎన్నికల సమయంలో ఓటర్లు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో అదనంగా పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అరకులోయ మండలంలోని లోతేరు,మాడగడ,కొత్తభళ్ళుగుడ పంచాయతీలలో కొత్తగా మూడు పోలింగ్ బూతులు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నియోజకవర్గం పరిధిలో 1200 ఓట్లు గల పోలింగ్ బూతులను గుర్తించి ఆ స్థానాలలో అదనపు పోలింగ్ బూతులు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని పాడేరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్.లోకేశ్వర రావు తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక తహసిల్దార్ కుమారస్వామి, డిప్యూటీ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్,గ్రామ రెవెన్యూ అధికారులు,బిజెపి, టిడిపి,జనసేన, వైయస్సార్ కాంగ్రెస్, జాతీయ కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాన్న అడుగుజాడల్లోనే నేను

**: బగ్గు అర్చన**

**- ఘనంగా జన్మదిన వేడుకలు**

**- పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి శ్రేణులు**

**- వృద్ధాశ్రమంలో అన్నదానం**

**- ఆసుపత్రిలో పండ్లు పంపిణీ**





**నరసన్నపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త బగ్గు అర్చన జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పోలాకి మండలం, కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కుమార్తె నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బ్లడ్ డొనేషన్ ,నరసన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ, గొట్టిపల్లి తపోవన వృద్ధాశ్రమంలో వృద్ధులకు, అన్నదానం, పశు వులకు పశుగ్రాసం అందించి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అర్చన కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బగ్గు అర్చన మాట్లాడుతూ నరసన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ప్రతి ఒక్కరు సుఖాలు, కష్టాలు వెనుక నేను ఉంటానని నాన్న అడుగుజాడల్లో నడుచుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తుపాన్ బాధిత రైతాంగాన్ని తక్షణమే ఆదుకోండి

**- సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్**

**కొత్తూరు, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మొంథా తుపాన్ దాటికి తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాదరావు డిమాండ్ చేశారు. కొత్తూరు మండలం లోని కర్లెమ్మ, గ్రామంలో తుపాన్ ను పాడైపోయిన మొక్క జొన్న, ప్రత్తి, పెసర మినుము తదితర పంటలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. ముఖ్యంగా ప్రత్తి పంట తడిసిపోయి పనికి రాకుండా పోయిందన్నారు. పప్పు ధాన్యాల పంటలైన పెసర, మినుములు తుపాన్ వర్షాలకు కుళ్ళి పోయాయన్ని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.మరో రెండు మూడు రోజుల్లో ఇండ్లకు తీసుకొని వెళ్లేందుకు సిద్ధంగా ఉంచిన మొక్క జొన్న వర్షాలకు తడిసి ముద్దయి మొలకలు వచ్చాయని రైతులు వాపోయారు.పాడైపోయిన పంటలు ఎన్యూమిరేషన్ చేసి నష్ట పరిహారం నమోదు లో అర్హులు, కౌలు రైతులను గుర్తించి తక్షణమే పరిహారన్ని ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సంద ర్భంగా సిర్ల మాట్లాడుతూ తుపాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు , వరి, ప్రత్తి, అరటి, మొక్కజొన్న,పప్పు ధాన్యాలు,కూరగాయ పంటలు ఆరుగాలం శ్రమించి పెట్టుబడులు పెట్టి చేతికి అంది వచ్చే సమయంలో మొంథా తుపాన్ ప్రభావం వల్ల రైతాంగాం తీవ్రంగా నష్టపోయారని వారికి పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రప్రభుత్వం పంటల మద్దత్తు ధర చెల్లింపులో నిభందనలు సడలించి రంగుమారిన ధాన్యం, ప్రత్తి, మొక్కజొన్న పంటలు యధావిధంగా మద్దత్తు ధర చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ పర్యటన లో పనస రమేష్, వైకుంఠ రావు, ధర్మారావు,వెంకటరావు , చిన్నరావు తదితరులు పాల్గొన్నారు.





## కల్వర్టు పునర్నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలి

**చింతపల్లి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** చింతపల్లి - చౌడుపల్లి ప్రధాన రహదారి మార్గంలో ప్రమాద భరితంగా ఉన్న కల్వర్టు ను పునర్నిర్మించేం దుకు అధికారులు చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెదిరెడ్ల బేతాళుడు అన్నారు. స్థానిక మాజీ ఉపసర్పంచ్ గంజారి రమణ తో కలిసి గురువారం ప్రమాద భరిత కల్వర్టును ఆయన సందర్శిం చి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి - చౌడుపల్లి ప్రధాన రహదారి మార్గంలో హిందూ స్మశాన వాటిక చెంత కల్వర్టు కోతకు గురవుతూ కుంగుతుందని, అన్నారు . ఈ మేరకు భారీ వాహనాలు ఈ రహదారి గుండా రాకపోకలు సాగిస్తే ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నందున అధికారులు అప్రమత్తమై భారీ వాహనాల రాకపోకలను ఈ మార్గం గుండా నిషేధించాలని అన్నారు .అదే క్రమంలో కల్వర్టు పునర్నిర్మాణానికి సంబంధిత శాఖ ఉన్నతాధి కారులు నిధులు మంజూరు చేసి, త్వరితగతిన కల్వర్టును పునర్నిర్మించాలని ఆయన కోరారు.



## జాతీయస్థాయి అథలిటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**నరసన్నపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్( కళాశాల) విద్యార్థులు జాతీయస్థాయి అథలిటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. వెస్ట్ గోదావరిలో జరిగిన అండర్ 19 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న డి భాను (లాంగ్ జంప్) , (డిస్క్ త్రో), పి. తేజేశ్వరి (రన్నింగ్ ) క్రీడల్లో ప్రతిభ చూపి జాతీయస్థాయికు ఎంపికయ్యారన్నారు.వీరిని కళాశాల ప్రాంగణంలో గురువారం ప్రిన్సిపల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు. జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరచాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం. నీలం ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలకు నష్టపరిహారం అందించాలి

**- డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**



**నరసన్నపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మోంథా తుఫాన్ ప్రభావం తో నీట మునిగిన పంటలను అధికారులు గుర్తించి వాటికి వెంటనే నష్టపరిహారం అందించాలని కృష్ణచైతన్య కోరారు . ఈ రోజు తుఫాన్ కారణంగా జలుమూరు మండలం రాయిపాడు గ్రామంలో నీట మునిగిన వరి పంటను పరిశీలించారు . జగనన్న ప్రభుత్వంలో పంటకు ఉచిత భీమా ఉండేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచిత భీమా తొలగించారని అన్నారు ,అన్ని విధాలుగా రైతులకు మోసం చేశారని మండిపడ్డారు . తక్షణమే పరిహారం చెల్లించాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ వాన గోపి, జిల్లా ఉప అధ్యక్షులు బగ్గు రామక్రిష్ణ, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు పైడి విటల్ రావు మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు బోర సింహాచలం, కన్నయ్య, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## వంశధార కాలనీ పాఠశాలను పరిశీలించిన ఈ.ఈ.

**నరసన్నపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని వంశధార కాలనీ పాఠశాలను ఆర్విఎం ఈ.ఈ గణపతి రావు గురువారం పరిశీలించారు. మోంతా తుఫాను ప్రభావంతో పాఠశాల స్లాబ్ కారుతుంది అన్న ఉపాధ్యాయుల ఫిర్యాదు మేరకు పరిశీలించి తక్షణ రిపేరుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయంగా ప్రాథమిక పాఠశాలను అంగన్వాడీ కేంద్రంలో కొనసాగించేందుకు అవకాశాలు పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున అదనపు తరగతి గది మంజూరు చేయాలని ఉపాధ్యాయులు ఈఈ గణపతి రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో ఎంఈఓ దాలినాయుడు, ఏ ఈ చంద్రమౌళి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## యూపీలో శ్రీకాకుళం వాసులకు రోడ్డు ప్రమాదం

**- స్పందించి సహకార అందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్**

**శ్రీకాకుళం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** ఉత్తరప్రదేశ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీకాకుళం జిల్లా వాసుల పరిస్థితిపై తక్షణమే స్పందించి వారికి మెరుగైన వైద్యం అందేలా చొరవ చూపారు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం జాన్పుర్ జాతీయ రహదారి వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా పలాస, కోటబొమ్మాళి, బ్రాహ్మణతర్ల ప్రాంతాలకి చెందిన పదహారు మంది వాసులు గాయపడ్డారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తక్షణ చర్యలు ప్రారంభించారు.గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి, జాన్పూర్ కలెక్టర్, వారణాశి అధికారులకు మరియు సంబంధిత ఆసుపత్రి వైద్యులకు ఎయిర్పోర్ట్ అథారిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డిల్లీ లో ఉన్న రామ్మోహన్ నాయుడు.. క్షతగాత్రుల ఆరోగ్యం పట్ల స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదించడంతో పాటు.. క్షతగాత్రులతో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. అత్యవసర వైద్య సహాయం అందించడంతో గాయపడిన వారి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోంది. క్షతగాత్రులను సురక్షితంగా స్వస్థలాలకు తరలించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు.



# తుఫాను నష్టం గుర్తింపుపై సర్వే

**:ఆర్డీవో లోకేశ్వరరావు**

**అరకులోయ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** తుఫాను వల్ల జరిగిన నష్టాన్ని గుర్తించేందుకు సర్వే జరుగుతుందని పాడేరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)ఎంవీఎస్. లోకేశ్వరరావు తెలిపారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఆయన విలేకరులతో గురువారం మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఉద్యోగుల బృందాలు నష్టాన్ని అంచనా వేసేందుకు సర్వే నిర్వహిస్తున్నాయన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు మొంథా తుపాను కారణంగా తలెత్తిన నష్టాన్ని వేస్తున్నట్టు ఆయన చెప్పారు.ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు,తహసిల్దార్లు, వ్యవసాయశాఖ సహాయ సంచాలకుల నివేదికలను పరిగణలోకి తీసుకొని నష్టాలపై అంచనాలు వేస్తామన్నారు.మొంథా తుఫాను,అతి భారీ వర్షాలు, బలమైన గాలుల తీవ్రతకు పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు,ప్రభుత్వ శిధిల భవనాలు కూలిపోయినట్టు, రహదారులకు గండ్లు పడినట్టు,చెట్లు నేల కొలిగినట్టు,గిరిజనుల నివాస గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నట్టు తమ వద్ద ప్రాథమిక సమాచారం ఉన్నప్పటికీ,సర్వే బృందాల నుంచి నివేదికలు అందిన తర్వాతే నష్టాన్ని అంచనా వేయగలమని ఆయన తెలిపారు.పాడేరు డివిజన్ పరిధిలో తుఫాను కారణంగా అపార నష్టం వాటిల్లినట్టు నిర్ధారించలేమని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.తుఫాను వల్ల గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నీట మునిగి పంట నష్టపోయిన గిరిజన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన చెప్పారు.అదేవిధంగా నివాస గృహాలు కోల్పోయిన బాధిత గిరిజన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులను సురక్షిత ప్రాంతాలకు తరలించి సకల సదుపాయాలు కల్పించినట్టు ఆయన చెప్పారు.తుఫాను దృష్ట్యా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజనులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేపట్టామన్నారు. తుఫాను కారణంగా గ్రామాల్లో ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకుగాను పాఠశాల, పంచాయతీ భవనాలు,అంగన్వాడి కేంద్రాలు,ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, పునరావశ కేంద్రాల్లో ఉన్న గిరిజనులను పరామర్శించి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించామన్నారు.కూటమి ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో మూడు వేల రూపాయల వంతున జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు.ఒక్కొక్క బాధితుడికి అయితే మాత్రం వెయ్యి రూపాయలు వంతెన చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొందన్నారు. తుఫాను బాధితులకు 25 కిలోల బియ్యం,పప్పు,నూనె, ఉల్లిపాయల వంటి నిత్యవసర సరుకులను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు.తుఫాను నష్టాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత ఆయన ఆదేశాల మేరకు తదుపరి కార్యకలాపాలను చేపడుతామని పాడేరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు తెలిపారు.విలేకరుల సమావేశంలో స్థానిక తహసీల్దార్ కుమారస్వామి, డిప్యూటీ తహసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్,గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# ఇదేమి వైసీపీ సభ కాదు

**- మండల పరిషత్తు సమావేశంలో వైసీపీ నాయకుల పెత్తనం ఏంటి**

**- ముగిసిన సర్వసభ్య సమావేశంలో నిరసన వ్యక్తం చేసిన సర్పంచ్ రఘు**



**పూసపాటి రేగ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశంలో సభ హుందాతనాన్ని, సభ సాంప్రదాయాలను పక్కనపెట్టి వైసిపి రాజకీయ సమావేశంగా మార్చేశారు అంటూ కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు జనసేన సర్పంచులు పిన్నింటి కుమార్, దేశెట్టి గణేష్ తో కలిసి మండల పరిషత్ సమావేశ మందిరంలోనే గురువారం నిరసన తెలిపారు. కొవ్వాడ సర్గదామం కు సంబంధించి క్రిమిలేయర్ స్ట్రక్చర్ విషయంలో వైకాపా తెదేపాకు సంబంధించిన ఎంపీటీసీ సభ్యులు పతివాడ అప్పలనాయుడు, పతివాడ తమ్మి నాయుడు వ్యవహార శైలి చూస్తే కొవ్వాడ పంచాయతీ ప్రతిష్టను దిగజార్చేందుకే కుట్ర 12నట్లు అర్థమవుతుందన్నారు. మండల సర్వ సభ్య సమావేశాన్ని నడిపించేది ఎంపీడీవో, ఎంపీపీ కాగా, అందుకు భిన్నంగా వైసీపీ నాయకుడు పతివాడ అప్పలనాయుడు సభను నడిపించే విధంగా ఉందని, ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. తన పంచాయతీకి సంబంధించి పూర్తి ఆధారాలతో వచ్చి వివరిస్తుండే సమయంలో ఎంపీటీసీ పరిధిలో సంబంధం లేని వైకాపాకు చెందిన పతివాడ అప్పలనాయుడు, అదేవిధంగా ఎంపీటీసీ పరిధిలో లేని పేరాపురం ఎంపీటీసీ సభ్యుడు తెదేపాకు చెందిన ప్రతివాడు తిమ్మనాయుడు అవగాహన లేని రాజకీయాలను చేస్తూ బురదజల్లేందుకు కుట్ర పన్నుతున్నారని, ఇది మండల సర్వసభ్య సమావేశం అని తెలుసుకోవాలి తప్ప రాజకీయ వేదిక కాదని ఆ నాయకులకు హితువు పలుకుతున్నట్లు కోట్ల నిరసన కార్యక్రమంలో తెలిపారు. మండల సర్వ సభ్య సమావేశంలో సమస్యలను పరిష్కరించాల్సిన వేదిక అని అటువంటి వేదికలను పార్టీ ప్రయోజనాలకు, రాజకీయాలకు వినియోగించుకోవాలనుకుంటే ఆ ఇళ్లల్లోనే సమావేశాలు పెట్టుకోవాలని తప్ప మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇటువంటివి పునరావృతం అయితే సహించేది లేదని రఘు ఘాటుగానే నిరసన కార్యక్రమంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# రక్తదానం చేసిన సీఐ శ్రీనివాసరావు

**నరసన్నపేట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** జిల్లాలో కొనసాగుతున్న అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా, శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో మెగా ఉచిత వైద్య శిబిరం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, హాజరై, మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని లాంఛనప్రాయంగా ప్రారంభించారు.



బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి రక్త దానం చేసి సిబ్బందిలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేశారు. పోలీస్ సిబ్బందికి స్ఫూర్తి కలిగించారు. రెడ్ క్రాస్ జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది. రక్తదానం చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించి, రెడ్ క్రాస్ వారి ప్రశంస, పతకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో భాగంగా జిల్లా పోలీస్ మెడికల్ యూనిట్, రెడ్ క్రాస్ సమితి,మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందాలకు ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాగాపు వాని చెరువు గండి..

**తెర్లా ం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** కాగాం రెవెన్యూ పరిధిలో గల పాముల వలస గ్రామానికి చెందిన కాగాపు వాని చెరువు ఈ మూడు రోజుల తుఫానుకు గండి వేసింది .ఆ చెరువు దిగువన సుమారు 50 ఎకరాల వరకు ఆయుకట్టుదారులుది వరి పంట వరద మయం కావడంతో ఆ రైతులు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయకట్టుదారులు ఎగిరెడ్డి రాములు కనకరాజు బడే సూర్యనారాయణ బడే లక్ష్మణరావు



బడే తిరుపతి నాయుడు రాము తదిత రైతులు తమ పంట పొలాలు నీటి మయం కావడంతో గ్రామానికి చెందిన అమరపు సురేష్ తన సొంత జెసిబి సాయంతో ఆ గండిని పూడ్చాడు. ఆ గండి ను పూర్చినందుకు ఆయుకట్టుదారులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అలా స్వచ్ఛందంగా గండి పూడ్చడం వలన అటు రెవెన్యూ యంత్రాంగం కూడా అతని అభినందించారు.

# బిజెపిలోకి పలువురు చేరిక



**నెల్లిమర్ల, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** వైసిపి నుంచి బిజెపిలోకి పలువురు చేరారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ నెల్లిమర్ల పార్టీ కార్యాలయంలో గురువారం వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వల్లూరు పంచాయతీ పరిధి పెదతరిమికి చెందిన వైసిపి ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి దేబార్కి జయరాజ్, గేదెల రమణ, గుషిణి గ్రామానికి చెందిన చందక శ్రీనివాసరావు, చందక స్వామినాయుడు, మజ్జి కంచెనాయుడు, సతివాడ గ్రామానికి చెందిన మీసాల పైడినాయుడు కుటుంబాలు వైసిపిని వీడి బిజెపిలో చేరాయి. ఈ సందర్భంగా మైపాడ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలలో బిజెపికి ఆదరణ పెరుగుతుందని, బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. అవినీతి రహిత పాలన బిజెపికే సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు మైపాడ మహేశ్వరి, ప్రధాన కార్యదర్శులు ఆల్తి నల్లిబాబు,మండల ఉపాధ్యక్షులు ఎస్ సూర్యనారాయణ, నడిపేన నారాయణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షురాలు దోమ కామేశ్వరి, కె మోహనరావు, దోమ నాగార్జున, బూసరి గౌరీ శంకర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన

**: ఎమ్మెల్యే బేబీనాయన**



**బొబ్బిలి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గంలో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, గౌరవ ముఖ్యమంత్రి గారి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) మరియు మున్సిపల్ చైర్మన్ శ్రీ రాంబర్కి శరత్ గురువారం బొబ్బిలి కోటలో లబ్దిదారులకు అందజేశారు. ఈ మేరకు బొబ్బిలి పట్టణం, దిబ్బ వీధికి చెందిన నిమ్మాడి లత కి రూ30,786/-, బొబ్బిలి పట్టణం, గొల్లపల్లికి చెందిన సోంబర్కి మనోహర్ కి రూ30,000/-, రామభద్రపురం గ్రామానికి చెందిన తిళ్ళపూడి రాజు కి రూ30,900/-, బొబ్బిలి పట్టణం, కోరాడ వీధికి చెందిన ?మండల రమణమ్మ కి రూ30,042/-, బొబ్బిలి పట్టణం, తారకరామ కాలనీకి చెందిన ?మడక ప్రసన్న కుమార్ కి రూ25,341/-, రేజేరు గ్రామానికి చెందిన బొమ్మినాయుని సుధారాణి కి లిరూ23,400/-, నందబలగ గ్రామానికి చెందిన బేత పారినాయుడు కి రూ27,810/-, లొల్లరపాడు గ్రామానికి చెందిన తింగలి నీరజ్ కి రూ19,850/-, బొబ్బిలి పట్టణం, గొల్లపల్లికి చెందిన ?కాకాల గ్రీష్మ హాసిని కి రూ39,500/-, ఎమ్మెల్యే బేబినాయన చేతులు మీదుగా చెక్కులను అందజేశారు.

# సఖి సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణం కళాభారతలో గురువారం నిర్వహించిన సఖి సురక్ష ప్రోగ్రాంలో మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణం మెప్మా వారు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ యు హెచ్ ఎం మరియు ఇ వైద్య ప్రైవేటు లిమిటెడ్ ద్వారా వైద్యులు సురేంద్ర, ఆల్కిత్, వినీత్ 12 మంది నర్సింగ్ స్టాఫ్, 8 మంది ల్యాబ్ టెక్నీషియన్స్, ఇద్దరు సహాయకులు హాజరై 1000 మంది గ్రూప్ సభ్యులకు స్క్రీనింగ్ చేసి, బ్లడ్ శాంపిల్ తీసుకొని వీరికి తదుపరి ఆరోగ్య సేవలు మరియు బీమా సౌకర్యం ఆన్లైన్ ద్వారా కల్పించుటకు గాను హెల్త్ క్యాంప్ నిర్వహించడమైనది.

# అవినీతి జాడ్యాన్ని తరిమికొట్టి సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని

**విజయనగరం నగరపాలక, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పల్లి నల్లనయ్య, ఏసీబీ డిఎస్పి ఎన్. రమ్య పిలుపునిచ్చారు.అవినీతి నిరోధక అవగాహన వారోత్సవాలలో భాగంగా ఈరోజు నగరపాలక సంస్థ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ మరియు నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ సమాజంలో అవినీతి లేకుండా నిజాయితీగా సేవలు అందించిన నాడే ఏ అధికారికైనా, ఉద్యోగి కైనా పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. అవినీతి అనేది ఓ వ్యాధి వంటిదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా తీసుకున్న జీతంతో, అవినీతి రహితంగా సేవలు చేసిన వారి జీవితం ఎంతో సాఫీగా, ఆనందంగా, మానసిక ప్రశాంతతతో సాగుతుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనలో భాగంగా అవినీతి నిరోధక సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యాలు కావాలన్నారు. లంచం అనేది పాపంగా, దుర్మార్గంగా పరిగణించాలన్నారు. అవినీతి మహమ్మారిని సమాజం నుండి తరిమికొట్టడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పి రమ్య మాట్లాడుతూ అవినీతితో ఏ ఒకరూ మనశ్శాంతిగా ఉండలేరన్నారు. లంచం, అవినీతికి పాల్పడిన వారు ఏసీబీ నుండి తప్పించుకోలేరన్న విషయాన్ని కూడా గమనించాలన్నారు. పూర్తి ఆధారాలతో మాత్రమే ఏసీబీ కేసును నమోదు చేస్తుందని అన్నారు. కావున ఎంతటి వారైనా ఈ తరహా నేరంలో బయటపడలేరని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఉద్యుక్త ధర్మాన్ని నిర్వహించి ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని కోరారు. మనిషికి ఉన్న అత్యాశే అవినీతికి ప్రధాన కారణమని అన్నారు. లంచంతో పట్టుబడితే శిక్ష పడడమే కాకుండా సమాజంలో తలెత్తుకోలేని పరిస్థితి ఉంటుందన్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టడం అంటే మన పాపాన్ని మనమే పెంచుకుపోతున్నట్లు అర్థమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, ఏసీబీ సీఐ మహేశ్వర రావు, నగరపాలక సంస్థ ఉద్యోగులు, వీధి శాఖల ప్రతినిధులు, అవినీతి నిరోధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సులో పొగలు.. భయాందోళనలో ప్రయాణికులు

**- భోగాపురం హైవేలో చోటు చేసుకున్న ఘటన**

**- కిటికీ గ్లాసులు పగలగొట్టి పరుగులు తీసిన ప్రయాణికులు**

**భోగాపురం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** ఇటీవల కర్నూలులో బస్సు ప్రమాదం మరువకముందే పలు చోట్ల ఇదే తరహాలో ప్రమాదాలు చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయి. దీంతో బస్సు ప్రయాణం అనగానే ప్రయాణికులు బెంబేలెత్తుతున్నారు. ప్రమాదం అనగానే అది చిన్నదైనా పెద్దదైనా అందులో ఉన్న ప్రయాణికులు మాత్రం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదే ఘటన భోగాపురం సర్వీస్ రోడ్ లో ఆంధ్ర బ్యాంకు సమీపంలో చోటుచేసుకుంది. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వెళ్లే పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులో 50 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. బస్సు ఎదురు భాగం నుంచి నిప్పురవ్వలు కిందకి పడగా, బస్సు డ్రైవర్ ఉన్నచోట దట్టంగా పొగలు వ్యాపించాయి. దీంతో అందులో ఉన్న ప్రయాణికులు బెంబేలెత్తిపోయి వెనుక గ్లాస్ డోర్ ను బద్దలు కొట్టి కిందకి దిగి పరుగులు తీశారు. పగలు వస్తున్నాయని తెలుసుకున్న డ్రైవర్ తక్షణమే ఆపి ప్రయాణికులను దించి వేశారు. ఇది తెలుసుకున్న ఎస్సై సూర్యకుమారి



సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన పరిస్థితిని తెలుసుకున్నారు. బస్సులో వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంవల్లనే ఇలా జరిగిందని, రెండు రోజుల క్రితమే బస్సు కండిషన్ పూర్తిగా చూసామని డ్రైవర్ ఎస్సై కు చెప్పారు. అక్కడే ఉన్న ప్రయాణికులను వెనకాలే వచ్చిన బస్సులో ఎక్కించి పంపించేశారు.

# అధికారుల వైఫల్యమే సభ అంతరాయానికి కారణమా...?

**- పొట్టు తప్పుతున్న మండల సర్వసభ్య సమావేశాలు**

**పూసపాటిరేగ, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు పెల్లి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారన్న నమ్మకంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల సర్వ సభ్య సమావేశాలను నిర్వహిస్తారు. సమావేశాలను సాంప్రదాయ బద్ధంగా అధికారులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ గత కొంతకాలంగా అధికారుల తప్పిదం వలన మండల సర్వసభ్య సమావేశాలు పక్కదారి పడుతున్నాయన్న అపవాదులు చోటు చేసుకుంటున్నాయి. సభను ఎంపీపీ హనుమత్తో అధికారులు సమర్థవంతంగా నిర్వహించాల్సి ఉంటుంది. కానీ మండల పరిషత్తు సమావేశాల సమయంలో ఎంపీడీవో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ ఇతరత్రా సాంకేతిక కారణాలను ఎరగా చూపి మరికొందరికి బాధ్యతలను అప్పగించడంతో సభలను నిర్వహించడంలో వారు వైఫల్యం చెందుతున్నారన్న విమర్శలు రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి. తాజాగా జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో రాధిక గురువారం పాల్గొనాల్సి ఉంది. కానీ ఆమె అత్యవసరంగా సెలవు పెట్టి ఆమె స్థానంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఎవరే అన్నది అంతుపట్టని చిక్కు సమస్యగా గురువారం సమావేశంలో మిస్టరీగా మారింది. సభా వేదికపై మండల పరిషత్తు పరిపాలన అధికారి వైయస్సార్ నాయుడు తో పాటు, పిఓపిఆర్డి జ్ఞానేశ్వర్ రావు కూడా ఉండడంతో సభ్యులకు ఎవరు ఇన్చార్జి ఎంపీడీవో తెలియని పరిస్థితి నెలకొంది. దీనితో సభను నడిపించే తీరు కూడా



అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారన్న విమర్శలు మూటగట్టుకున్నాయి. ముందు రెండు మూడు శాఖల ను సమీక్షించిన అధికారులు తర్వాత ముగింపు పలికే ప్రయత్నం చేశారు. దీనితో సభ్యుడు తమ్మి నాయుడు సభను అర్ధాంతరంగా వాయిదా వేయడంపై అభ్యంతరం తెలపగా మరల అధికారులు సభను నిర్వహించారు. మధ్యలో సమస్యలు సభ్యులు లేవనెత్తేటప్పుడు ఇన్చార్జి ఎంపీడీవో గా ఎవరు నిర్ణయం తీసుకోవాలని ది తేల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. సభ కొవ్వాడ స్వర్గధామం విషయంలో సభ్యులు లేవనెత్తిన సమస్యకు సభ పక్కదారి పట్టడమే కాకుండా కేకలు అరుపులతో సభ దద్దరిల్లియడంతో ఇంచార్జ్ ఎంపీడీవో గా ఎవరు ఏ నిర్ణయం తీసుకోలేక తెల్ల మోకాలు వేయడంతో సభ నిర్వహణలో పూర్తి వైఫల్యం చెంది మండల పరిషత్ చరిత్రలోనే పూర్తి వైఫల్యం అని పలువురు ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు

# మండల స్థాయి అధికారులు సేవలకు అభినందనీయం

**: ఎంపీపీ ప్రమీల**



**గుర్ల, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మెంథా తుఫాన్ ప్రభావం చూపిన మూడురోజులు మండల స్థాయి అధికారులకు, సచివాలయం సిబ్బంది ఉత్తమ సేవలందించారని ఎంపిపి పొట్నూరు ప్రమీల కొనియాడారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ, గ్రామీణ పంచాయతీరాజ్, విద్యుత్, వ్యవసాయ శాఖ,వైద్య, తదితర శాఖలకు చెందిన అధికారులు గ్రామాల్లో సచివాల సిబ్బంది తుఫాన్ వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా లేకుండా చర్యలు తీసుకున్నందుకు. ఎంపీపీ ధన్యవాదాలు తెలిపారు. తుఫాన్ సమయంలో గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది చూపిన అంకిత భావాన్ని ఎంపీపీ ప్రశంసించారు. ఎక్కడ పనిచేసిన ఇలాంటి విపత్కర పరిస్తితిలో అందుబాటులో ఉంటూ ప్రజలను అప్రమత్తం చేసి పూర్తి స్థాయిలో సేవలు అంచిచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నా

# వైయస్సార్ పార్టీ కోటి సంతకాల కోలాహలం.!

**మెరకముడిదాం, అక్టోబరు 30, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీలలో ప్రైవేటు వ్యక్తులకు భాగస్వామ్యము కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన దృశ్యా దానిని వ్యతిరేకిస్తూ మెరక ముడిదాం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల.వెంకట్రావు ఆద్వర్యం లో పెద్ద ఎత్తున కోటి సంతకాల సేకరణను గురువారం విస్తృతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెరకముడిదాం మండలం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల కు శ్రీకారం చుట్టింది. గురువారం ఇప్పలవలస, చినబంటుపల్లి, లెంకపేట, బోడందరవలస గ్రామాల్లో మెడికల్ కాలేజీలు పి పి పీ విధానం ను వ్యతిరేకిస్తూ కోటి సంతకం ల సేకరణను జరిపారు. పేద ప్రజలకు వైద్య సౌకర్యాలు మెరుగ్గా అందాలనే దృక్పథంతో జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీ లను ప్రభుత్వ పరంగా చేపడితే, అలాంటి మెడికల్ కాలేజీలను తెలుగుదేశం ప్రభుత్వం ప్రైవేట్ పరంగా, వ్యాపార దృక్పథంతో చేపట్టటం ఎంతవరకు సమంజసం అని మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కోట్ల. వెంకటరావు ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేసి ఈ మెడికల్ కాలేజీ లను యధాతతంగా, ప్రభుత్వాధీనంలోనే, నిర్మాణాలు చేపట్టి, ప్రభుత్వమే నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో కోట్ల. వెంకట రావు, తాడ్డి. వేణుగోపాలరావు, బూర్లె. నరేష్ కుమార్, పప్పల. కృష్ణమూర్తి, చినబంటుపల్లి ఎంపీటీసీ సభ్యురాలు పల్లి. బంగారమ్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లి. కృష్ణమూర్తి నాయుడు, లంక త్రినాథ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావిత కుటుంబాలను పరామర్శించిన

**: యువ సర్పంచ్ భూపాల్ నాయుడు**



**లక్కవరపుకోట, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో మొంథా తుఫాన్ కారణం గా ఖాసా పేట గ్రామం లో భారీ వర్షాలు కారణం గా కొన్ని ఇళ్లు దెబ్బ తిన్నాయి వీటిని గ్రామం కీ చెందిన యువ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు వి ఆర్ ఓ అర్జున తో కలిసి గురువారం పరిశీలించి బాధితులను పరామర్శించి ప్రభుత్వ సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు కూటమి ప్రభుత్వం తుఫాన్ ప్రభావిత కుటుంబాలను ఆదు కునేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది అని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు టీడీపీ నాయకులు పాల్గొన్నారు

# బిల్లలవలసలో పారిశుధ్యం పనులు.!



**మెరకముడిదాం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో బిల్లలవలస గ్రామంలో పారిశుధ్య పనులు సర్పంచ్ తిరుమలరాజు పాపయ్యమ్మ ఆధ్వర్యంలో ముమ్మరంగా జరుగుతున్నాయి. కాలువల పూడికతీతలతో పాటు, కాలువల్లో బ్లీచింగ్ జల్లటం, వాటర్ ట్యాంక్లో క్లోరినేషన్ వంటి కార్యక్రమాలను పంచాయతీ అధికారులు పర్యవేక్షణ లో చేస్తున్నారు. తుఫాన్ అనంతరము గ్రామంలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా గురువారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి వర్మ రాజు, కార్యదర్శి భాష, పారిశుద్ధ్య కార్మికుడు బంగారి గ్రీన్ గార్డులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోపాష్టమి వేడుకలల్లో పాల్గొన్న జడ్పీచైర్ పర్సన్ కుటుంబం



**విజయనగరం టౌన్, అక్టోబరు 30, మేజర్‌న్యూస్:** విజయనగరంలోని తననివాసమైన సిరి సహస్ర రైజింగ్ ప్యాలెస్ లో కార్తీక మాస గోపాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), ఆయన సతీమణి శ్రీమతి మజ్జి పుష్పాంజలి, అల్లుడు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ గోపాష్టమి వేడుకలులో పాల్గొని శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. హిందువులకు అత్యంత ప్రీతిపాత్రమైన గోపాష్టమి వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# జేఎన్టీయూ గురజాడను అభివృద్ధి చేయండి



**గుర్ల, విజయనగరం, అక్టోబర్30, మేజర్ న్యూస్:** జేఎన్టీయూ గురజాడ విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ గా నియమితులైన ఆచార్య వి వి సుబ్బారావు ని ఆయన చాంబర్ లో ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి విశ్వవిద్యాలయ పరిస్థితులను వీ సీ కి వివరిస్తూ, 2007లో ఎక్స్టెన్షన్ సెంటర్ గా ఏర్పడిన జేఎన్టీయూ గురజాడ విశ్వవిద్యాలయం అనేక ఆటుపోట్లకు గురయిందని, విద్య పరంగా పరిపాలనపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని తెలిపారు. గతంలో విశ్వవిద్యాలయంలో జరిగిన అనేక అవినీతి అక్రమాలపై ఉత్తరాంధ్ర విద్యార్థి సేన పోరాటం చేసిన విషయాలను గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న ఏకైక సాంకేతిక విశ్వవిద్యాలయం ఇదొక్కటేనని, దీనిని అభివృద్ధి పరచాల్సింది పోయి స్వార్థపూరిత ఆలోచనలతో గత పాలకులు తీసుకున్న అవినీతి నిర్ణయాలతో విశ్వవిద్యాలయ ప్రతిష్ట దిగజారిందని ఎంసెట్లో చాలా ఎక్కువ ర్యాంకు వచ్చినవాడు యూనివర్సిటీని ఎంచుకునే స్థాయికి విశ్వవిద్యాలయ ప్రతిష్ట దిగజారిందని తెలిపారు. కేవలం మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రైవేట్ కాలేజ్ గా ఉంటూ వచ్చిన జేఎన్టీయూ ఇప్పుడు వారి కబంధహస్తాల నుంచి బయటకు రావలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నత స్థానంలో ఉండాల్సిన జెఎన్టియు గురజాడ అధమ స్థానంలో ఉండడం విచారించదగ్గ విషయమని, ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా అప్పట్లో విశ్వవిద్యాలయం ఏర్పడిందని, ఆ స్ఫూర్తిని పక్కనపెట్టి స్వార్థ రాజకీయాలకు నెలవైంద ని, తెలియజేస్తూ, ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని విశ్వవిద్యాలయాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తే ప్రతి విద్యార్థి ఉద్యోగస్తుడిగా ఎదుగుతారని, ఈ ప్రాంతం అభివృద్ధికి ఇది చాలా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా రాజకీయ నాయకుల కబంధహస్తాల లోంచి విముక్తి కలిగించి విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యలను విన్న వీ సీ సుబ్బారావు స్పందిస్తూ, విశ్వవిద్యాలయ ప్రతిష్ట ను పెంచేందుకు విద్య మరియు పరిపాలనపరంగా అభివృద్ధి పరిచేందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటానని, ఈ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ప్రతి విద్యార్థి కి ఉద్యోగం రావడమే లక్ష్యంగా ప్రయత్నం చేస్తామని మిస్పాక్షికమైన ప్రొఫెసర్లను కీలక స్థానాల్లో ఎంపిక చేసుకుని పాలనపరంగా పారదర్శంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావాడ సీతారాం, డాక్టర్ అల్లాడి వీరభద్రరావు, డాక్టర్ దంతేశ్వర పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకొండ పాత రెవిన్యూ డివిజన్ ను జిల్లా చేయాలి లేదా శ్రీకాకుళం జిల్లాలో పాలకొండను కలపాలి

**- 31 నుంచి రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలి**



**పాలకొండ, అక్టోబర్ 30, మేజర్న్యూస్:** పాలకొండ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలోఅయ్యప్ప శంకర్ ఫంక్షన్ హాల్ నందు బుడితి అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణం లో గల అన్ని వర్గాలకు చెందిన ప్రముఖులు హాజరై తమ మద్దతూ తెలిపారు.రాజకీయాలకు అతీతంగా జరిగిన సమావేశంలో ప్రముఖులు, తెలుగుదేశం,వైయస్సార్,కాంగ్రెస్,సిపిఐ పార్టీలతో పాటు గ్రామ సర్పంచులు,నగర పంచాయతీ కౌన్సిలర్లు,వర్తక, వాణిజ్య,వ్యాపార సంఘాలనాయకులు,ఉద్యోగులు, విశ్రం తి ఉద్యోగులు,విశ్రాంత సైనిక ఉద్యోగ సంఘం,ఆర్.ఎం.పి డాక్టర్స్ యూనియన్,పాలకొండప్రెస్ క్లబ్ ,రైతు సంఘాలు,ఆటో వర్కర్స్,హొటల్స్ యూనియన్ నాయకులు,పట్టణ పౌరులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ శ్రీ కోట దుర్గమ్మ ఆలయం సమీపంలో నేటి నుండి జరిగే రిలే నిరాహార దీక్ష కార్యక్రమం జయ ప్రధానికి సన్నద్ధం చేశారు.



- **తుఫాను ప్రభావం పై అధికారులతో సమీక్ష సమావేశం**
- **గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

# రైతే ముఖ్యం - రైతే క్షేమం

**పాచిపెంట, అక్టోబర్ 30, మేజర్న్యూస్:** మొంథా తుఫాను ప్రభావం వలన ప్రజలు మరియు రైతులు నష్టపోకూడదని రైతే ముఖ్యం రైతే క్షేమం ప్రభుత్వానికి ముఖ్యమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచించారు. మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో గురువారం మండల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గిరిజన మంత్రి గుమ్మడి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి తుఫాను ప్రభావం వలన కలుగు నష్టాలు గురించి వివిధ శాఖల అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు.తుఫానకు ముందు తర్వాత అన్ని పరిస్థితులను పర్యవేక్షిస్తూప్రజలపై ఎటువంటి ప్రభావం పడకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సచివాలయంలో అధికారులు మరియు సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాలలో ప్రతి గంటకి ఒకసారి తుఫాను ప్రభావిత పరిస్థితులు నివేదికలను ఇవ్వాలని అలాగే క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పర్యవేక్షణ పెంచాలని సూచించారు. అత్యవసర వనరులు, రక్షణ బృందాలు వైద్య సేవలు సిద్ధంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దగడ్డ జలాశయాన్ని మంత్రి సందర్శించి నీటి మట్టాలు, గేట్లు నియంత్రణపై పెద్ద గడ్డ జలాశయం ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలాశయం భద్రత, ఎంబాంక్మెంట్ పరిస్థితులు, వరద నీరు అవుట్ ఫ్లో ఇన్ ఫ్లో వాటి యొక్క వివరాలపై ఆరా తీశారు. ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు. తుఫాను ప్రభావం నేపథ్యంలో ముందస్తు చర్యలు మరింత వేగవంతం చేయాలని సూచించారు. తుఫాను ప్రభావం పై మండలంలో జరిగిన సంఘటనలు పై తాసిల్దార్ బి రవి ఎంపీడీవో బి వి జె పాత్ర లను అడిగి తెలుసుకున్నారు.

# బస్సు లో గంజాయి రవాణా చేస్తే సమాచారం ఇవ్వండి



**పాలకొండ, అక్టోబర్ 30, మేజర్న్యూస్:** ఆర్టీసీ బస్సు ల లో అక్రమం గా రవాణా చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని పాలకొండ ఎక్సైజ్ సిఐ సూర్యకుమారి అన్నారు. పాలకొండ ఆర్టీసీ బస్సు డిపోలో గురువారం ఎక్సైజ్ సీఐ సూర్యకుమారి మరియు పాలకొండ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రయెగా మూర్తి సమావేశం లో మాట్లాడారు. గంజాయి బస్సుల్లో రవాణా చేస్తే తనిఖీలు చేయమని అలాగే ఎక్కడైనా దొరికినట్లు అయినా సమాచారం ఇమ్మని పలు సూచనలు ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు కండక్టర్లకు మిగతా సిబ్బందికి సూచించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీరు ఎల్ రాము, యూనియన్ నాయకులు బికే మూర్తి, మరియు ఆర్టీసీ ఉద్యోగులు అధిక సంఖ్యలో, పాల్గొని ఉన్నారు.

# జిల్లాకు రానున్న మరో 1,641 దోమ తెరలు



**పార్వతీపురం, అక్టోబర్ 30, మేజర్న్యూస్:** రెడ్ క్రాస్ సంస్థ ద్వారా జిల్లాకు మరో 1,641 దోమతెరలు రానున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఏ.విజయశాంతి తెలిపారు. మలేరియా ప్రభావిత ప్రాంతాల్లోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలకు వీటిని పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఇదివరకు 1700 దోమతెరలను రెడ్ క్రాస్ సంస్థ వితరణ చేయగా, వీటిని అత్యవసరమైన ఆశ్రమ పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాకు మరిన్ని అవసరం ఉన్నందున అదనంగా 1641 దోమతెరలు రెడ్ క్రాస్ సంస్థ అందజేయనుందని తెలిపారు. వీటిలో సాలూరు, కురుపాం, జి ఎల్ పురం ఆశ్రమ పాఠశాలలకు 1,400 దోమ తెరలు, సీతంపేటలో 241 దోమతెరలను ప్రాజెక్ట్ అధికారి వారి ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# అన్నదాత అతలాకుతలం... నిండా ముంచిన మెందా తుఫాన్

- **దేసూరిగెడ్డ వరద ఉధృతికి నీటి ముంపులో వరి పంటలు**
- **రైతులను ఆదుకోవాలి రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేష్**
- **కర్షకులకు కష్టాన్ని,నష్టాన్ని మిగిల్చిన మొంథా తుఫాన్**

**గరుగుబిల్లి, అక్టోబర్ 30, మేజర్న్యూస్:** మరికొద్ది రోజుల్లో వరి పంట లు చేతికందుతాయని అనుకున్న సమయంలో మొంథా తుఫాన్ కారణంగా పలు రైతులకు చెందిన వరి పంటలు నేలమట్టమయ్యాయి. దీంతో ఈఏడాది వరి పంట దిగుబడి ప్రశ్నార్థకమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన మెంతా తుఫాను కర్షకులకు కష్టాన్ని, నష్టాన్ని మిగిల్చి వెళ్ళింది.వర్షాలతో పాటు గాలులు వేయడంతో పలు గ్రామాల్లోని వరి పంటలు నేలమట్టం కాగా మరికొన్ని గ్రామాల్లో కోసిన వరి పంట నీటి ముంపులో ఉన్నాయని రైతులు తెలిపారు.పంట దశకు వచ్చిన వరి పంట నీటి ముంపులో ఉండడంతో ఎందుకు పనికిరాకుండా పోతుందని ఆయా గ్రామాలకు చెందిన అన్నదాత లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రావుపల్లి గ్రామంలో దేసూరి గెడ్డ వరద ఉధృతికి దాదాపు రెండు వందల ఎకరాలు పైబడి ఇంకా వరి పంటలు నీటి ముంపు లోనే ఉన్నా యి.దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని గ్రామ పంచాయ తీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) తెలిపారు.ప్రస్తుతం పంట దశలో ఉన్న వరి



పంట నీటి ముంపులో ఉండడంతో ఎందుకు పనికి రాకుండా పోతుందని రైతులు పేర్కొంటున్నారు. గరుగుబిల్లి, హిక్కిం వలస గ్రామాల్లో పలువురు రైతులకు చెందిన వరి పంటలు నేల మట్టమవ డంతోపాటు నీటిముంపులో ఉన్నా యి.ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి పండించిన వరి పంట నేల మట్టమవ డంతో ఈఏడాది దిగుబడి అంతంత మాత్రమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈమేరకు ప్రభుత్వం పట్టించుకుని పంట నష్టాలకు గురైన రైతులకు పరిహారం అందించాలని కోరుతున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ముందస్తు చర్యలతో....

# విపత్తు నుంచి రాష్ట్రాన్ని కాపాడారు



**- మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు వెల్లడి - ఆర్ టి జి ఎస్ నుంచి ఇచ్చిన సలహాలతో సత్ఫలితాలు - సుదీర్ఘ పరిపాలన దక్షత కలిగిన సి ఎం చంద్రబాబు నాయుడు - సమన్వయంతో విపత్తును ఎదుర్కోవడం జరిగింది...ఎంపీపీ రామారావు**

**గరుగుబిల్లి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** ప్రణాళిక బద్ధంగా ముందస్తు చర్యలు తీసుకుని మెందా విపత్తు నుంచి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు రాష్ట్రాన్ని కాపాడా రని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు.ఈ మేరకు గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ రామారావు మాట్లాడారు.సుదీర్ఘ పరిపాలనా దక్షత కలిగిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబ పెద్దగా తీసుకున్న చర్యల కారణంగానే ఇంత పెద్ద విపత్తులో ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని పేర్కొ న్నారు.వాతావరణ శాఖ నుంచి తుఫాను తీవ్రతపై హెచ్చరికలు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సచివాల యంలోని రియల్ టైం గవర్నెన్స్ సిస్టంలోనే ఉంటూ రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ సచివాలయాల వరకు తీసుకోవలసిన చర్యలపై అధికార యంత్రాంగముకు ఇచ్చిన సూచన లు,ఆదేశాలు సత్ఫలితాలను ఇచ్చా యన్నారు.కిందిస్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు తుఫాను పట్ల ఎంతో అప్రమత్తంగా వ్యవహ రించడం జరిగిందన్నారు.తొలుత మెందా తుఫాన్ ప్రభావంపై కాస్త ఆందోళన కలిగినప్పటికీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నిరంతర సమీక్ష వల్ల విపత్తు నుండి బయట పడ్డామని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు వ్యాఖ్యానించారు.తుఫాన్ కారణం గా మండల కేంద్రంలోని కార్యాల యాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీల పరిధిలోని అధికారులను ఎప్పటికప్పుడు అప్ర మత్తం చేస్తూ ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టార న్నారు.ఈసందర్భంగా ఎంపీపీ రామారావు మండల అధికారులకు అభినందనలు తెలియజేశారు.

# ఎన్ క్యు ఏ ఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రాల పనితీరుపై తనిఖీ

**- వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడి**
**- జూమ్ ద్వారా సౌకర్యాలపై పరిశీలించిన బృంద సభ్యులు**
**- అందుతున్న వైద్య సేవల ద్వారా గ్రేడింగ్ లు నిర్ధారణ...డాక్టర్ తిరుమలప్రసాద్**



**గరుగుబిల్లి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్య సౌకర్యాలలో అందించే ఆరోగ్య సంర క్షణ సేవల నాణ్యతను నిర్ధారించేం దుకు మరియు పెంచడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగు తోందని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడిం చారు.మండల పరిధిలోని ఉద్దవోలు గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రస్తు తం కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలు అమలు అవుతున్నాయా లేదా అనే అంశంపై గురువారం ఎన్ క్యూ ఏ ఎస్ కార్య క్రమం అమలులో భాగముగా జూమ్ ద్వారా బృంద సభ్యులు పరిశీలన చేశారు.ఈసందర్భంగా గ్రామ పంచా యతీల పరిధిలోని ఆరోగ్య కేంద్రాల లో కేంద్ర ప్రభుత్వం అనుకున్న లక్ష్యం మేరకు కార్యక్రమాలు విజయవంతం గా జరుగుతున్నాయా లేదా అనే విషయంను పరిశీలించి గ్రేడులను నిర్ధారించనున్నారు.అనంతరం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ మాట్లా డుతూ భారత ప్రభుత్వం జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలను(ఎన్ క్యూ ఏ ఎస్) విజయవంతంగా అమ లు చేసేందుకు ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా రోగ్య సౌకర్యాలలో అందించే ఆరోగ్య సంరక్షణ సేవల నాణ్యతను నిర్ధారించ డము మరియు పెంచడం లక్ష్యంగా నిర్ణయిం చడం జరిగిందన్నారు. ప్రభు త్వం ఎంపిక చేసిన ఆరోగ్య కేంద్రాల్లో ఏ మేరకు అమలవుతు న్నాయో అనే విషయమును బృంద సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి నివేది కలను అందజేయడం జరుగుతుంద న్నారు. ఆనివేదికల ఆధారంగా ఆరో గ్య కేంద్రాలకు గ్రేడులను నిర్ధారించ డం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

**- డి ఎల్ పి ఓ మునగాల నాగభూషణరావు వెల్లడి**
**- కార్యదర్శి అప్పారావుతో కలిసి పరిశీలించిన డి ఎల్ పి ఓ**
**- వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ప్రత్యేక చర్యలు**
**- రక్షిత మంచినీటి పథకాల్లో క్లోరినేషన్ చేయించాలి**



**గరుగుబిల్లి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మెంతా తుఫాన్ కారణంగా వర్షాలు కురిసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని పార్వతీపురం మన్యం జిల్లా డివిజ నల్ పంచాయతీ అధికారి మునగాల నాగభూషణరావు అన్నారు.మండ ల పరిధిలోని పెద్దూరు గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడుల ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమమును గురువారం డిప్యూ టీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేప ట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావుకు డి ఎల్ పి ఓ నాగభూషణరావు సూచించారు. అనంతరం డి ఎల్ పి ఓ మాట్లాడు తూ తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరచాల్సి ఉందని పేర్కొన్నా రు.అదే విధంగా రక్షిత మంచినీటి పథకాలు మంచినీటి బోరు బావులు తదితర ప్రదేశాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపం లోని కాలువల్లోకి మళ్లించాలని తెలియజేశారు.పక్కా కాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం బ్లీచింగ్, ఫినాయిల్ వేయించాలన్నా రు.ఆయా గ్రామ పంచాయతీలలో వ్యాధులు ప్రబలినట్లయితే గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్రమ త్తంగా ఉంటూ తక్షణమే వైద్య సిబ్బం దికి సమాచారం అందించాలని కోరారు.ఈపరిశీలనలో గ్రామ పంచా యతీ కార్యదర్శి బంటు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన

# వరి పంటను పరిశీలిస్తున్న రైతుసంఘం

**- కౌలు రైతు సంఘం నాయకులు**



**సీతానగరం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మండలంలో మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటను కౌలు రైతు సంఘం పరిశీలించింది ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు రెడ్డి లక్ష్మీనాయుడు,కౌలు రైతు సంఘం నాయకులు రెడ్డి రమణమూర్తి మాట్లాడుతూ మాట్లాడుతూ. బూర్జ గ్రామంలో తుఫాన్ ముందే సుమారు 20 ఎకరాలు వరకు కోతలు కోసినట్లు రైతులు తెలిపారని, తుఫాను ప్రభావంతో వరి పనలు చాలావరకు పడిపోయి నీట మునిగాయని, చేతికొచ్చిన పంట నోటికొచ్చేసరికి నేలపాలు అయిందని రైతులు లబోదిబోమంటున్నారని, కానీ వ్యవసాయ అధికారులు ఎవరూ కూడా ఇంతవరకు గ్రామానికి వచ్చి పంట నష్టాన్ని పరిశీలన చేసి అంచనా వేయలేదని, రైతు నాయకులు వద్ద రైతులు తమ ఆవేదనను వెలబుస్తున్నారని, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికైనా మండలంలో గల గ్రామాలను సందర్శించి రైతు పంటలను పరిశీలించి పంట నష్టం అంచనా వేయాలని, మండలమంతా ఇదే పరిస్థితి నెలకొంది, కావున తడిసిన ధాన్యమని, తేమ శాతంఉన్నాయని అని నిబంధనలు పేరుతో ధాన్యం కొనకుండా ఆటంకపరచోద్దని రైతు పండించే ప్రతి గింజను ప్రభుత్వం నేరుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని,లేనియెడల బాధిత రైతులతో ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటరమణ మరియు రైతులు గుణుపూరు సింహాచలం, బంకురు శివున్నా యుడు, గుణుపూరు సత్యం నాయుడు, బంకురు నూకం నాయుడు, కొట్టాన రామినాయుడు,కొట్టాన గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పునరుద్ధరణ పనులు

**- సీతారాంపురంలో ఎల్ టి కేబుల్ పై చెట్టు కొమ్మలు తొలగింపు**
**- ఉద్దవోలులో విద్యుత్తు స్తంభం ఏర్పాటు**
**- విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీనివాసనాయుడు**



**గరుగుబిల్లి, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మెంతా తుఫాను కారణంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో విద్యుత్ శాఖకు సంబంధించిన పునరుద్ధరణ పనులు ఏఈ బడే శ్రీనువాస నాయుడు ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. కొంకడి వరం పంచాయతీ పరిధిలోని సీతారా ంపురం గ్రామంలో విద్యుత్తు ఎల్ టి కేబుల్ పై చెట్టు విరిగి పడింది. తక్షణమే ఆ చెట్టును తొలగించి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించడం జరిగిందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసునాయుడు తెలిపారు. అదే విధముగా ఉద్దవోలు గ్రామంలో విద్యుత్ స్తంభం ఒకవైపు పూర్తిగా ఒరిగిపోయింది. దీంతో ఒరిగిపోయిన విద్యుత్ స్తంభమును తొలగించి కొత్త స్తంభమును వేయడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామ సచివాలయాల పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తం చేయడంతో పాటు విద్యుత్తు సరఫరాకు సంబంధించి ఎక్కడ ఎటువంటి సమస్య తలెత్తిన తక్షణమే విద్యుత్తు సిబ్బందితో అక్కడికి చేరుకునేలా పార్వతీపురం మన్యం జిల్లా విద్యుత్ శాఖ అధికారుల సూచనలు సలహాలు మేరకు ముందుగా ప్రణాళికలు తయారు చేసుకోవడం జరిగిందన్నారు.గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి ఇటీవల సీతానగరం మండలం బూర్జ గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కు ప్రత్యామ్నాయ విద్యుత్తు లైను పరిధిలో విద్యుత్తు తీగలపై చెట్టు కొమ్మ పడడంతో విద్యుత్ సరఫరా నిలిచి పోయిందన్నారు. తక్షణమే చెట్లు కొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధించామని వెల్లడించారు.తుఫాన్ సమయంలో దిగుస్థాయి సిబ్బంది సహకారంతో విద్యుత్తు సరఫరాకు ఆటంకం లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసునాయుడు.

# సీఎం సహాయనిధికి 5 లక్షలు విరాళం అందించిన గంటా రవితేజ

## – తుపాను నేపథ్యంలో పుట్టినరోజు వేడుకలు రద్దు చేసుకున్న యువనేత రవితేజ



**భీమునిపట్నం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** సీఎం సహాయ నిధికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు, టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజగురువారం రూ. 5 లక్షలు అందజేశారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి నివాసంలో కలిసి ఈ మేరకు చెక్కును అందించారు.

మొంథా తుపాను రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపిన నేపథ్యంలో గురువారం తన పుట్టినరోజు వేడుకలను రవితేజ రద్దు చేసుకున్నారు. బాధితులను ఆదుకోవడానికి తన వంతు బాధ్యతగా నియోజకవర్గంలో పార్టీ యువతతో వచ్చి ఈ మొత్తాన్ని విరాళంగా ఇచ్చారు. అనంతరం ఆయన కు "గీత మకరందం" ఆధ్యాత్మిక గ్రంథాన్ని లోకేష్ కు బహూకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాల గురించి లోకేష్ చర్చించారు. భీమిలి టీడీపీకి కంచుకోటని, కె.ఎస్.ఎస్.లు.. కమిటీలు.. విజయవంతంగా పూర్తి చేశామని రవితేజ తెలిపారు. లక్ష పైగా పార్టీ సభ్యత్వాలు నమోదు చేసిన విషయాన్ని లోకేష్ కు వివరించారు. యువత భాగస్వామ్యంతో పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా ముందుకు వెళు తున్నామని ఆయన చెప్పారు. రవితేజకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన లోకేష్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో మమేకం కావాలని ఎటువంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# మొంథా తుఫాన్ విధ్వంసంతో వందల ఎకరాల్లో పంట నష్టపోయిన కౌలు రైతులు

## ప్రభుత్వం తప్పక ఆదుకోవాలి... మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

**– మొంథా తుఫాన్ బాధిత కౌలు రైతన్నలను ప్రభుత్వం తక్షణం ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలి**

**– మొంథా తుఫాన్ కారణంగా ఆరుగాలం కష్టపడి పండించిన పంట మొత్తం నీటి పాలు అయి తీవ్రంగా నష్టపోతున్నాం**

**– జనార్ధనవలస గ్రామం కౌలు రైతులు**

**బలిజిపేట, అక్టోబర్ 30, మెజర్‌న్యూస్:** పార్వతిపురం నియోజకవర్గ బలిజిపేట మండలం జనార్ధనవలస గ్రామంలో నేడు పర్యటించిన మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో పాల్గొనిన అనంతరం గ్రామ కౌలు రైతులు అంతా కలిసి మొంథా తుఫాన్ విధ్వంసం కారణంగా తమ గ్రామంలో సుమారుగా వంద ఎకరాలు పంట నీటిపాలు అయిపోయి తీవ్ర నష్టం జరిగిందని తమని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వం దృష్టికి మాజీ ఎమ్మెల్యే తీసుకెళ్లి తమకు వ్యయం జరిగేలా చూడాలని వేడుకొనగా వారి సమస్యను విన్న మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు వ్యవసాయ అధికారుల దృష్టిలో కౌలు రైతులు సమస్యను పెడుతూ బలిజిపేట మండలం వెంగళరాయపురం పంచాయతీ జనార్దనవలస గ్రామానికి చెందిన కౌలు రైతులు తుఫాను కారణంగా ఆరుగాలం కష్టపడి పండించి చేతికింది వచ్చిన వరి పంట నీట మునిగి కోతకు సిద్ధమైన వరి చేను నెలకొరగడం వలన తీవ్రంగా నష్టపోతున్నారని కావున బాధ్యత గల ప్రభుత్వం తక్షణము సంబంధిత అధికారులను పంపించి పంట నష్టం అంచనాలను వేయించి ఎవరైతే కవులు రైతులు తమ పంటలను నష్టపోయారో వారందరికీ కూడా ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాల్సిందిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని మరియు



అధికారులను కోరడం జరుగుతుందని తెలియచేశారు. ఈ సందర్భంగా కవులు రైతులు మాట్లాడుతూ ఒక్కో రైతు 5 నుంచి పది ఎకరాలు చొప్పున కౌలుకు చేయడం జరుగుతుందని అయితే కోతకు సిద్ధమైన వరి పంట మొత్తం నేలకొరిగి నీటిపాలు అయినదని తామంతా అప్పులు చేసి మరి పండించిన పంట ఇలా బొగ్గు పాలు కావడం తామంతా అప్పుల్లో కూరుకుపోయి తీవ్రంగా నష్టపోతున్నామని కావున తమ కవులు రైతులను తప్పకుండా ఈ ప్రభుత్వం ఆదుకొని తీరాలని వారంతా మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు గారి ద్వారా జిల్లా అధికారులను వేడుకున్నారు.

# కౌన్సిల్ సమావేశంలో రచ్చరచ్చ

## సభ్యులకు తెలియకుండా ఏజెండా పొందుపర్చటంపై తీవ్ర అభ్యంతరం



**పాలకొండ, అక్టోబర్ 30, మెజర్‌న్యూస్:** పాలకొండ నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం రచ్చరచ్చగా సాగింది. సభ్యులకు తెలియకుండా ఏజెండాలో పొందుపర్చిన కొన్ని అంశాలపై చైర్మన్, కమిషర్‌ను సభ్యులు నిలదీశారు. దీంతో ఏజెండాలో కొన్ని అంశాలను ఆమోదానికి నోచుకోలేదు. చైర్మన్ ఆకుల మల్లేశ్వరి అధ్యక్షతన గురువారం నగర పంచాయతీ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలకలవాణి చెరువు డంపింగ్ ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానిక సభ్యులకు తెలియకుండా రూ.36.5 లక్షలు నిధులు కేటాయింపుపై అధికార, పాలకపక్ష సభ్యులు నిలదీశారు. గతంలో ఆ చెరువు వద్ద డంపింగ్ యార్డును స్థానికులు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు. కనీసం స్థానిక సభ్యులు అభిప్రాయం కూడా తీసుకోకుండా ఇటువంటి నిర్ణయం కరెక్టు కాదన్నారు. అలాగే నగర పంచాయతీకి ట్రాక్టర్లు లీజు వ్యవహారంపై సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఏడాదికి రూ.7లక్షలు బిల్లులు ఇచ్చే బదులు సొంతంగా ట్రాక్టరును కొనుగోలు చేసుకోవచ్చునని హితవు పలికారు. రాయుడు కొనేరు గట్టుపై స్థానికులు సొంత సొమ్ముతో పనులు చేస్తే.. రూ.63 వేలు బిల్లులు పెట్టడం సరికాదని తప్పు పట్టారు. వర్షాలు కారణంగా పారిశుద్ధ్యం పూర్తి పడకేసిందని ప్రజలు నిలదీస్తున్నారని సభ్యులు ఎకరువు పెట్టారు. లక్షలాది రూపాయులు నిధులు వెచ్చించినట్టు ప్రకటనలు చేస్తున్నారని పనులు కావడం లేదన్నారు. అవినీతి కేసులో ఇరుక్కుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి బద్రికి మళ్లీ కోర్టు అర్డరుతో నగర పంచాయతీలోకి తీసుకున్నప్పటికీ అవినీతి సామ్రాజాన్ని స్థాపించారని సభ దృష్టికి తీసుకువచ్చారు. బద్రికి ఉద్యోగ అనుమతి ఉందా.. అని ప్రశ్నించారు. జీత,భత్యం లేకుండా బద్రి ఎందుకు ఉద్యోగం చేయాల్సిన అవసరమేమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కమిషనర్ రత్నారాజు, కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, తుమ్మగుంట శంకరరావు,కడగల రమణ, కిల్లారి మోహనరావు, కె.బాబి, భాసూరు కాంతారావు, తుమల లక్ష్మణరావు, చైర్మన్ ప్రతినిధి ఆకుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాలకు రోజు విడిచి రోజు తాగునీరు

## – భీమిలి జోనల్ కమిషనర్ ఇప్పినాయుడు



**విశాఖపట్నం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్–1 భీమునిపట్నం పరిధిలో 1,2,3 వార్డులలోని పలు ప్రాంతాలకు రోజు విడిచి రోజు తాగునీరు అందించడం జరుగుతుందని భీమిలి జోన్ జోనల్ కమిషనర్ ఇప్పినాయుడు గురువారం పత్రికా ప్రకటన ద్వారా 1వ జోన్ (భీమిలి జోన్) ప్రజలకు తెలియజేశారు.

మొంథా తుఫాన్ కారణంగా గోస్తని నది ప్రవాహం పెరగడంతో, ఇన్ ఫిల్ట్రేషన్ వెల్స్ పూర్తిగా మునిగిపోవడం వలన ప్రతిరోజు పంప్ చేసే నీరు బురదగా మారిందని, అందువలన ఆ నీటిని శు ద్ధి చేసి సరఫరా చేయడానికి కొంత సమయం పడుతున్నందున ప్రజలకు అందించే తాగునీరు రోజు విడిచి రోజు కుళాయి ద్వారా వార్డు నంటర్లు 1, 2, 3 ప్రాంతాల్లో అనగా తగరపువలస, సంగివలస, చిట్టివలస, చిల్లపేట, బ్యాంక్ కాలనీ, మామిడిపాలెం, భీమిలి, కృష్ణ కాలనీ, బర్మా కాలనీ, ఎగువపేట, వలందపేట, సత్యనారాయణపేట, రెల్లివీది, తోటవీధి మొదలైన ప్రాంతాల్లో నీటి సరఫరా చేయబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. మిగిలిన సమయాల్లో నీటి వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయబడతుందని, ప్రతి రోజు నీటి సరఫరా సమయాలలో మార్పులు చోటుచేసుకునే అవకాశ మున్నందున నగర ప్రజలు గమనించి జీవీఎంసీ తాగునీటి విభాగానికి సహకరించవలసిందిగా జోనల్ కమిషనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**వివరాల కొరకు ఈ క్రింది అధికారులను సంప్రదించవచ్చును:**

వార్డు నం. 1 – ఇన్చార్జ్ ఏ ఈ పి. శివకుమార్, మొబైల్ నంబర్: 94949 15740, వార్డు నం. 2 – ఇన్చార్జ్ ఏఈ : ఎన్. జ్యోస్నా మొబైల్ నంబర్: 80961 41940, వార్డు 3 – ఇన్చార్జ్ ఏఈ కె. గీతలక్ష్మి మొబైల్ నంబర్: 78939 82956.... నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా నిమిత్తం: ఎం. త్రినాథ్, మొబైల్ నం. 9866046100, 8008303041 వారిని సంప్రదించాలని జోనల్ కమిషనర్ తెలిపారు.

# గడువు లోగా మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేయాలి



## – వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, అక్టోబర్ 30, మేజర్‌న్యూస్:** భోగాపురం ఎయిర్ పోర్టు కు అనుసంధానించే ప్రధాన రహదారుల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వాటిని గడువులోగా పూర్తి చేయాలని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన ఏడు ప్రధాన రహదారుల పురోగతిని ప్రతీ 15 రోజులకు ఒకసారి సమీక్షించటం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కైలాసగిరిపై నిర్మాణంలో ఉన్న త్రిశూల్ ప్రాజెక్ట్ పనులు కూడా జనవరి నెలాఖరుకి పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. వుడా పార్క్ ఆవరణలో స్కేట్ బోర్డ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. తదుపరి ప్రణాళిక విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా ఇటీవల ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తుల గడువు వచ్చే ఏడాది జనవరి 23 వరకు పెంచిందని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కమిషనర్ కె. రమేశ్ , చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్పా, ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, తదితరులు పాల్గొన్నారు.